Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 276 | హైదరాబాద్ | గురువారం 20 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## ఆధారాలతో వస్తా.. చర్చకు సిద్ధమా!

### రెవెన్యూ మంత్రికి ఏలేటి సవాల్



**హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన భూ దందాలు, నిషేధిత జాబితాపై శ్వేతపత్రం విడుదల చేయాలని భాజపా శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శాసనసభలోని మీడియా పాయింట్ వద్దకు గురువారం (నేడు) ఆధారాలతో వస్తానని, రెవెన్యూ మంత్రి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో పెద్దఎత్తున అవినీతి జరుగుతోంది. లక్షల ఎకరాల విలువైన భూములతో బేరసారాలు ఆడుతున్నారు. దీని వెనుక కుట్ర ఉంది. దీనికి కారకులు ఎవరో తేలాలి. 22ఏ జాబితాతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ప్రభుత్వం మౌనంగా ఉంటోంది. ఖరీదైన పారిశ్రామికవాడ భూములను రెసిడెన్షియల్ జోన్లుగా మార్చుకుంటున్నారు. దీనిపై సీబీఐ, ఈడీ విచారణ జరపాలి. నా వద్ద ఉన్న నివేదికలను కేంద్ర దర్యాప్తు సంస్థలకు అందజేస్తా" అని పేర్కొన్నారు.



## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సత్తా చాటాలి

### అవసరమైన ప్రచారం.. ఇతర సహకారానికి ముందుంటాం

కీలకమైన రాష్ట్రాల్లో తెలంగాణ నేతలు అక్కడే మకాం వేసేందుకు సిద్ధం

యువతకు మరింత చేరువయ్యేలా రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాలు

సీడబ్ల్యూసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

ఐదు రాష్ట్రాల్లో త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి సత్తా చాటాలని, అందుకు అవసరమైన అన్నిరకాల సహకారం అందించేందుకు తెలంగాణ కాంగ్రెస్ సిద్ధంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.

**న్యూఢిల్లీ, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**

అధిష్టానం ముఖ్యమంత్రులకు మాట్లాడే అవకాశం ఇవ్వగా, సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ వ్యూహాలు, జాతీయ స్థాయిలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఉత్తరప్రదేశ్, పంజాబ్ వంటి కీలకమైన రాష్ట్రాల్లో ప్రచారం నిర్వహించేందుకు తెలంగాణకు చెందిన ముఖ్య నాయకులు, పీసీసీ ప్రతినిధులు సిద్ధంగా ఉన్నారన్నారు. అధిష్టానం ఆదేశిస్తే.. పార్టీ విజయంలో కీలక భూమిక పోషించే ప్రచారం కోసం అక్కడే మకాం వేసి పూర్తిస్థాయిలో పనిచేస్తారని సీఎం తెలిపారు. తెలంగాణలో తమ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను ఆయా

- మిగతా 2వ పేజీలో

## నేడు దక్షిణాది రాష్ట్రాల సీఎంల భేటీ

### బుధవారం రాత్రి చెన్నై చేరుకున్న అమిత్ షా



**చెన్నై, ఆగస్టు 19**

దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సదస్సు నిమిత్తం కేంద్ర హోం మంత్రి అమిత్ షా బుధవారం రాత్రి చెన్నై చేరుకున్నారు. కాగా దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొనే సదస్సు బుధవారం రాత్రి లాంఛనంగా ప్రారంభమైంది. తొలిరోజు ఆయా రాష్ట్రాల అధికారులు సమావేశమైనట్లు సమాచారం. గురువారం ఉదయం దక్షిణాది రాష్ట్రాల సీఎంల కీలక సదస్సు జరగనుంది. కాగా మీడియాకు అనుమతి లేదని ప్రకటించడంతో పాటు సమావేశ వివరాలను పీఐబీ వర్గాలు బుధవారం రాత్రి విడుదల చేశాయి. ఇందులో కేంద్ర హోం అమిత్ షా అధ్యక్షతన జరిగే 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశానికి ఉపాధ్యక్షుడిగా తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్ వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. సమావేశంలో

- మిగతా 2వ పేజీలో




## ఆర్జేడీ కన్నెర్ర

### విద్యార్థుల ఆందోళనలో 'ఏకే- వినియోగంపై నిరసన

పాట్నాలో లోక్‌భవన్‌కు మార్చ్

నకిలీ ఏకే- గన్‌లతో నిరసనకారుల ఆందోళన

నిరసనకారులపై పోలీసుల వాటర్ క్యానన్ల ప్రయోగం

**పాట్నా, ఆగస్టు 19:**

నీట్ లీక్ వివాదంపై బీహార్‌లో విద్యార్థుల నిరసన సందర్భంగా ఒక పోలీస్ ఏకే–47తో కాల్పులు జరుపడంపై ఆర్జేడీ కన్నెర్ర చేసింది. ఆ పార్టీ బుధవారం నిర్వహించిన 'లోక్ భవన్ మార్చ్' తీవ్ర ఉద్రిక్తతకు

- మిగతా 2వ పేజీలో

## బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

### సకాలంలో రుణాలు అందజేయాలి

క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల ప్రగతికి అనుగుణంగా వ్యూహాలు

బ్యాంకర్ల సమితి సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రైతులు రుణం కోసం బ్యాంకులను వెతుక్కుంటూ రావడం కాదు.. బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని.. ప్రతి రైతుకూ సకాలంలో రుణం ఇవ్వాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. అర్హులైన అన్నదాతలు అప్పు కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదని.. క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాల అభివృద్ధికి అనుగుణంగా బ్యాంకుల వ్యూహాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు.

2






## 2 చరణాలకే కట్టుబడతాం

### వందేమాతరం పూర్తిగా ఆలపించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించిన సీడబ్ల్యూసీ

- రామాలయంలో చందాచోరీ అంశంలో ప్రభుత్వానిదే జవాబుదారీ
- చైనా ఆక్రమణలపై సమాధానం చెప్పాలి.. విద్యార్థుల డిమాండ్లను తీర్చాల్సిందే
- పోటీ పరీక్షల విధానంలో సంస్కరణలపై కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల నుంచి నివేదికలు
- మరిన్ని నగరాల్లో రాహుల్ 'ఛాత్రోంకీ గూంజ్'కార్యక్రమం
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు

2

జాతీయగేయం వందేమాతరంను పూర్తిగా ఆలపించాలన్న మోదీ సర్కార్ కొత్త నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణాయక కమిటీ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) తప్పుబట్టింది. మహాత్ముడు, నెహ్రూ, నేతాజీ, సర్దార్ పటేల్ తదితర దిగ్గజ నేతలు 1937లో చేసిన తీర్మానం మేరకే వందేమాతరం గేయంలో తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.

## వన్ డే.. వన్ వర్సిటీ!

### జన్ జెడ్‌కు చేరువయ్యేందుకు మోదీ ప్రభుత్వ ప్రయత్నం



**న్యూఢిల్లీ, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**

దేశంలో పరీక్ష పత్రాల లీకేజీలు, పరీక్షల్లో అవకతవకలే ప్రధానాంశాలుగా విద్యార్థి, యువత కొనసాగిస్తున్న వరుస ఆందోళనల నేపథ్యంలో మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జన్ జెడ్‌కు చేరువయ్యే ప్రయత్నాలను ప్రారంభించింది. ఇందుకోసం 'వన్ డే, వన్ యూనివర్సిటీ' కార్యక్రమాన్ని తలపెట్టింది. ఇందులో భాగంగా కేంద్ర మంత్రులు ప్రతి రోజూ ఒక యూనివర్సిటీకి

- మిగతా 2వ పేజీలో



## విద్యపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి

### ప్రభుత్వం కల్పించే విద్యను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 19**

ప్రభుత్వం విద్యారంగంపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు, స్నానపు గదులు, మరమ్మత్తుల పనులకు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ పాఠశాలకు 50 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులు,

- మిగతా 2వ పేజీలో

# విద్యపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

30 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి పూర్తి అయిన తర్వాత విద్యార్థుల కొరకు 200 వందల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2 వేల 500 మంది విద్యార్థులు చదువుకునేలా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను వసతి గృహ సదుపాయంతో నిర్మించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో సన్న బియ్యంతో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం జరుగుతుందని, విద్యార్థుల సంక్షేమంలో భాగంగా 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, భవిష్యత్తులో మరిన్ని నియామకాలు చేపట్టి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రిని పూర్తి సౌకర్యాలతో నిర్మించడం జరిగిందని, త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని, ప్రజల సౌకర్యార్థం 23 మంది వైద్యులను నియమించడం జరిగిందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన విద్యా హక్కును రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, మెరుగైన విద్యా విధానం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యాసంస్థలలో మధ్యాహ్న భోజనం, విద్యా బోధన, ఇతర సదుపాయాలపై ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో 3 ఆశ్రమ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పాఠశాలను విద్యార్థులకు సౌకర్యవంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని, తరగతి గదులు, వసతి గదులు, త్రాగునీరు, భోజనశాల ఇతర సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. భీమారంలో భోజనశాల, అదనపు గదులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లాలో 6.14 శాతం అదనంగా విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

**చెన్నూర్ లో:** చెన్నూర్ పట్టణంలోని మహిళా శక్తి భవన్ లో కాకా వెంకటస్వామి ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా కాకా వెంకటస్వామి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్య కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని, టామ్ కామ్ సమన్వయంతో విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలను రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అందించేందుకు జర్మన్, జపనీస్ భాషలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు మందమర్రిలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి దాదాపు 100 మందికి శిక్షణ అందించడం జరుగుతుందని, అభ్యర్థులు ఏకాగ్రతతో శిక్షణ పొంది విదేశీ ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల సమస్యలు, సూచనలు, ఫిర్యాదుల కొరకు ఓపెన్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల సమస్య బాధ్యతతో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఉండే ఈ ఓపెన్ బాక్స్ లో తమ ఫిర్యాదును వేసినట్లయితే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. భవిష్యత్తును దెబ్బతీసే అంశాలకు దూరంగా ఉండి కెరీర్ పై దృష్టి సారించాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం ఎస్.ఐ., కానిస్టేబుల్ నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో రాణించి ఉద్యోగం సాధించాలని తెలిపారు.

– చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తి కావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం పొడిగింపు పనులకు 1 కోటి 25 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులు, 20 లక్షల రూపాయల సి.బి.ఎఫ్. నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. విద్యపై ప్రభుత్వం పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్య అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం సిసి రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, హైమాస్ లైట్లు, త్రాగునీరు అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని, సమాజంలో కళాశాల విద్యార్థుల పాత్ర కీలకమైనదని, రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉంటుందని, చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ప్రయత్నించడమే మొదటి విజయమని తెలిపారు. విద్యార్థులు తమ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మార్చాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన విద్యా వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో అవసరమైన అధ్యాపకుల నియామకం, తరగతి గదులు, ల్యాబ్ లు, సిబ్బంది నియామకం చేపట్టి విద్యార్థులకు సమగ్ర విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో నైపుణ్యం పెంపొందించుకోవాలని, 100 శాతం తరగతులకు హాజరు కావాలని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలిచి సమాజానికి సేవలు అందించాలని తెలిపారు.

**మందమర్రిలో:** మందమర్రి మండల కేంద్రంలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఉచిత శిక్షణ కేంద్రం ద్వారా ఎస్.ఐ., కానిస్టేబుల్ నియామకానికి అవసరమైన శిక్షణను అభ్యర్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అవకాశం ఉన్న చోట వచ్చిన ఉద్యోగాన్ని విధిగా నిర్వహించాలని, అభివృద్ధి చెందాలని తెలిపారు. నిరుద్యోగ యువత కొరకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేసి వృత్తి విద్యా కోర్సులను అందించడం జరుగుతుందని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఖరీదైన శిక్షణ భారం కాకూడదనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విదేశాలలో ఉద్యోగం కొరకు జర్మన్ భాష నేర్చుకుంటున్న అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, విదేశీ ఉద్యోగాలలో రాణించాలని తెలిపారు. ఈ ప్రాంతం నుండి వందలాదిమంది యువత ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలను వెలుగులు నింపాలని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా విశేషంగా కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి వృత్తి విద్యా శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఐ., కానిస్టేబుల్ నియామకాల కొరకు అభ్యర్థులకు శిక్షణ అందించేందుకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. పోటీ ప్రపంచంలో ఏకాగ్రతతో శిక్షణ పొంది పట్టుదలతో ఉపాధి కొరకు ప్రయత్నిస్తేనే విజయం సాధించవచ్చని తెలిపారు.

# ఆర్జేడీ కన్నెర్ర

(మొదటి పేజీ తరువాయి)




దారితీసింది. ర్యాలీలో నకిలీ ఏకే–47 గన్ను పట్టుకుని ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. లోక్‌భవన్ ముట్టడికి వెళ్తున్న నిరసనకారులపై పోలీసులు వాటర్ క్యానన్లను ప్రయోగించారు. ఈ ర్యాలీకి నేతృత్వం వహించిన ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్‌ను అరెస్ట్ చేశారు. సీఎం సామ్రాట్ చౌదరి ఆదేశాల మేరకే వాటర్ క్యానన్లను ప్రయోగించారని ఆరోపించారు. ప్రజలు మేల్కొన్నారని, ఇలాంటి చర్యలతో ఉద్యమాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. గత నెలలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద సీ జేపీ ఆధ్వర్యంలో విద్యార్థుల నిరసనకు మద్దతుగా పాట్నాలో విద్యార్థుల నిరసనలు కొనసాగాయి. అయితే జూలై 25న సివాన్ జిల్లాలో ఒక పోలీస్ కానిస్టేబుల్ ఏకే–47తో నిరసనకారులపై కాల్పులు జరిపిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఈ సంఘటనపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బుధవారం 'రాజ్ భవన్ మార్చ్'కు ప్రతిపక్ష ఆర్జేడీ పిలుపునిచ్చింది. ఈ ర్యాలీకి తేజస్వీయాదవ్ నేతృత్వం వహించారు. జేపీ గోల్‌అంబర్ వద్ద పెద్ద సంఖ్యలో ఆర్జేడీ కార్యకర్తలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు సమావేశమయ్యారు. అనంతరం రాజ్‌భవన్‌వైపు మార్చ్ గా బయలు దేరారు. ఈ సందర్భంగా ఐదువేల మంది మద్దతుదారులతో చేపట్టిన పాదయాత్ర ఐదు కిలోమీటర్లు కొనసాగగా తేజస్విని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా పోలీసులకు, తేజస్వి, మద్దతుదారులకు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. నిరసనకారులపై పోలీసులు వాటర్ కెనాన్లు ప్రయోగించి చెదరగొట్టి తేజస్విని అరెస్టు చేశారు. ఆ తర్వాత ఆయనను విడిచిపెట్టారు. నిరసన సందర్భంగా బొమ్మ ఏకే చేతబూని కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రలో ఆర్జేడీ ఎంపీ మీసా భారతి కూడా పాల్గొన్నారు. బీహార్‌లో పేపర్ లీకులు, నిరుద్యోగం, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తారు. 'విద్యార్థులపై ఏకే 47 ప్రయోగించినట్లు బీహార్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో అంగీకరించిందని మేం విన్నాం. నిరసనలో ఏకే 47 వాడకానికి ఎవరు అనుమతి ఇచ్చారని బీహార్ ప్రభుత్వాన్ని కోర్టు ప్రశ్నించింది' అని ఆమె అన్నారు. గత నెలలో పాట్నా సమీపంలోని సివాన్ లో విద్యార్థుల నిరసనల సమయంలో పోలీస్ కానిస్టేబుల్ అభిషేక్ కుమార్ ఏకే–47తో కాల్పులు జరుపడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఆ కానిస్టేబుల్‌ను బీహార్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే సివాన్, భోజ్‌పూర్ జిల్లాల ఎస్పీలను బదిలీ చేసింది. సివాన్ ఎస్పీ పూరన్ కుమార్ ఝా పర్యవేక్షణలో ఏకే–47 రైఫిల్‌ను వినియోగించినట్లు ఆరోపణలు రావడంతో కొత్త పోస్టింగ్ కోసం ఆయనను వెయిటింగ్ లిస్ట్‌లో ఉంచారు.

తేజస్వీయాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, జైలుకు వెళ్లేందుకు కూడా భయపడబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులు, నిరుద్యోగ నిర్మూలన, పరీక్షాపత్రాల లీకేజీల అరికట్టడం, పరీక్షలలో పారదర్శకత కోసం ఎల్లప్పుడూ గళమెత్తుతామని చెప్పారు. ఇదంతా సీఎం సామ్రాట్ చౌదరి ఆదేశాల మేరకే జరుగుతోంది. దీనివల్ల (వాటర్ క్యానన్ల ప్రయోగం వల్ల) ఎలాంటి మార్పు ఉండదు. ప్రజలు చైతన్యవంతులై వీధుల్లోకి వచ్చారు. ఇక ప్రభుత్వం తలొగ్గక తప్పదు. ఇలాంటి ఎత్తుగడలు పని చేయవు అని ఆయన అన్నారు.



## బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలి

హైదరాబాద్, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యసాధనలో బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు కీలక భాగస్వాములుగా మారాలన్నారు. కేవలం ప్రభుత్వ వ్యయంతోనే ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాదని, భారీస్థాయిలో ప్రైవేటు పెట్టుబడులు, బలమైన ఆర్థిక సంస్థలు, లోతైన ఆర్థిక మార్కెట్లు, వినూత్న నిధుల విధానాలు అవసరమని స్పష్టంచేశారు. బుధవారం ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమితి(ఎస్ఎల్‌బీసీ) సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... "తెలంగాణ రైజింగ్ 2047 కేవలం విజన్ డాక్యుమెంట్ కాదు. ప్రజలతో ప్రభుత్వానికి ఉన్న అభివృద్ధి ఒప్పందం. దానికి 'బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్'ను రూపొందించాలి. బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను ఎంతవరకు సాధించాయన్నదే కాకుండా, ఇచ్చిన రుణాలతో ఎంత అభివృద్ధి జరిగింది.. ఎన్ని పరిశ్రమలు వచ్చాయి.. ఎన్ని ఉద్యోగాలు కల్పించామనే అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకోవాలి. వ్యవసాయ ఉత్పాదకత ఎంత పెరిగింది.. గ్రామీణ ఆదాయం ఎంత మెరుగుపడింది.. ఎంతమేర ప్రైవేటు పెట్టుబడులు వచ్చాయన్నదే బ్యాంకింగ్ పనితీరుకు నిజమైన కొలమానంగా నిలుస్తుంది. రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే కేవలం రికవరీ చర్యలకే పరిమితం కాకుండా, రైతు ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించాలి. ఈఏడాది జూన్ నాటికి బ్యాంకులు వ్యవసాయరంగానికి రూ.52,337 కోట్లు రుణాలుగా అందించడం అభినందనీయమే అయినా సకాలంలో పంపిణీ చాలా ముఖ్యం. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ పద్దు కింద ఈ త్రైమాసికంలో రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలను బ్యాంకులు ఆమోదించడం అభినందనీయం. రుణాలకు పూచీకత్తు నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దు. గ్రామాల్లో బిజినెస్ కరస్పాండెంట్లను వెంటనే క్రియాశీలకం చేయాలి.. లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేసి ప్రతి గ్రామానికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలి. మహిళా స్వయం సహాయక సంఘాలను బ్యాంక్ లింకేజీలకే పరిమితం చేయకుండా మైక్రో ఎంటర్‌ప్రైజెస్‌గా తీర్చిదిద్దేలా వారికి రుణాలివ్వాలి" అని పేర్కొన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సత్తా చాటాలి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రచారాన్ని రూపొందిస్తామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో గట్టిగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పేపర్ లీకేజీ, అయోధ్య రామాలయంలో చందాల చోరీ వంటి విషయాల్లో బీజేపీ తీరును క్షేత్రస్థాయిలో ఎండగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదే సమయం యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు, సమరశీల పోరాటాలు చేపడుతున్నామని వివరించారు. భవిష్యత్ ఎన్నికల్లో యువతే కీలకపాత్ర పోషించనున్నందున, వారి సమస్యలపై నిరంతరం దృష్టి సారిస్తున్నామని చెప్పారు.

## నేడు దక్షిణాది రాష్ట్రాల సీఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

చర్చించబోయే కీలక అంశాలను ప్రకటించారు. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పరిధిలోని పెండింగ్ అంశాలు, రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ, అంతర్రాష్ట్రప్రాజెక్టులు, మహిళలు, పిల్లలపై జరిగే అత్యాచార కేసుల త్వరిత విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుల ఏర్పాటు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, విమానయాన రంగానికి చెందిన మౌలిక వసతులు, విద్యా సంబంధిత అంశాలు ఎజెండాలో ఉన్నాయి. అమిత్ షా పర్యటించే మార్గాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు. కాగా ఏపీ సీఎం చంద్రబాబు సదస్సు నిమిత్తం బుధవారం రాత్రి చెన్నై చేరుకున్నారు.

## వన్ డే.. వన్ వర్సిటీ!

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి, అక్కడి యువతతో ముఖాముఖి చర్చలు జరుపుతారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడంతోపాటు వారిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. విద్యార్థులు, యువత కోసం ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను వారికి వివరిస్తారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి సంబంధించి వర్సిటీలతోపాటు, మంత్రుల పర్యటనల సమన్వయ బాధ్యతలను ప్రభుత్వం విద్యా మంత్రి ప్రల్హాద్ జోషి, యువజన వ్యవహారాల మంత్రి మన్సుఖ్ మాండవీయలకు అప్పగించింది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' కార్యక్రమంపై బుధవారం ప్రధాని మోదీ సారథ్యంలో జరిగిన కేబినెట్ భేటీలోనూ చర్చించారు. దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వర్సిటీలతోపాటు డీమ్డ్ వర్సిటీలు కలిపి 1,300 వరకు ఉన్నట్లు అంచనా.

# 2 చరణాలకే కట్టుబడతాం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)

ఈ మేరకు సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయం 'ఇందిరాభవన్'లో బుధవారం మధ్యాహ్నం పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఏకంగా నాలుగు గంటలకుపైగా సీడబ్ల్యూసీ భేటీ జరిగింది. సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతోపాటు అజయ్ మాకెన్, కేసీ వేణుగోపాల్, ప్రియాంకాగాంధీ, అంబికాసోనీ, ముకుల్ వాస్నిక్, జైరాం రమేశ్‌లతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి(తెలంగాణ), వీడీ సతీశన్(కేరళ), సుక్విందర్ సింగ్ సుఖూ(హిమాచల్ ప్రదేశ్), డీకే శివకుమార్(కర్ణాటక) పాల్గొన్నారు. తర్వాత సీడబ్ల్యూసీ నిర్ణయాలను కేసీ వేణుగోపాల్, జైరాంరమేశ్ మీడియాకు వెల్లడించారు. భేటీలో మొత్తం 88 మంది పాల్గొన్నారని 33 మంది మాట్లాడారని తెలిపారు. "వందేమాతరంలో తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలని 1937 అక్టోబర్ 28న రవీంద్రనాథ్ ఠాకూర్ సూచనమేరకు నాటి దిగ్గజ నేతలు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, మౌలానా ఆజాద్ నిర్ణయించారు. మేం సైతం వాళ్ల నిర్ణయాలకే కట్టుబడి ఉంటాం. కాంగ్రెస్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలే ఆలపిస్తాం. వందేమాతరం, జనగణమన అంటే మాకు ఒక భావోద్వేగ అంశం. బీజేపీకి మాత్రం ప్రతిదీ రాజకీయమే"అని అన్నారు. హల్ద్వానీలో ఖర్గే సభ ముగిసిన తర్వాత ఆ ప్రాంగణాన్ని బీజేపీ అనుబంధ సంఘాలు శుద్ధి చేయడం ఏమాత్రం




ఆమోదయోగ్యం కాదని వేణుగోపాల్ మండిపడ్డారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా, జాతీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న నాయకుడి విషయంలో ఇలా వ్యవహరించడం దారుణమన్నారు.

### విఫలమైన విదేశాంగ విధానం

నీట్ వంటి కీలక ప్రశ్నపత్రాల లీకేజీ ఉదంతంలో మోదీ ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని సీడబ్ల్యూసీ భేటీలో తీర్మానించారు. 2014 ఏడాది నుంచి 154 పేపర్ లీకేజీ ఉదంతాలు వెలుగుచూశాయి. నీట్ పేపర్‌లీకేజీ ఘటనలో 29 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. గత ఐదేళ్లలో ఇలాంటి ఉదంతాల్లో 90 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. గత 12 ఏళ్లలో ఉపాధి అవకాశాలు అడుగంటాయి. విద్యావ్యవస్థ వ్యాపారవ్యవస్థగా తయారైంది.

జంతర్‌మంతర్‌లో విద్యార్థుల చలో సంసద్ ర్యాలీ సహా పలు రాష్ట్రాల్లో ఉద్యమించిన యువతపై ఎలక్ట్రిక్ షాక్ బ్యాటన్లు, బాష్పవాయుగోళాలు, పెల్లెట్ గన్‌లు, ఏకంగా ఏకే47ను ప్రయోగించారు"అని సీడబ్ల్యూసీ తీర్మానంలో నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయోధ్య రామాలయంలో కోట్ల రూపాయల విరాళాలు చోరీకి గురైన అంశంలోనూ ప్రభుత్వానిదే జవాబుదారీ అని నేతలు తెగేసిచెప్పారు. కీలక అంశాలపై ప్రభుత్వం తరఫున సమాధానం చెప్పాల్సిన వేళ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు రాకుండా ముఖం చాటేశారని సీడబ్ల్యూసీ తప్పుబట్టింది. పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రతిపక్షాలు సంపూర్ణ విజయం సాధించాయని సీడబ్ల్యూసీ అభిప్రాయపడింది. రాహుల్‌గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న ఛాత్రోంకీ గూంజ్(విద్యార్థుల గొంతుక) కార్యక్రమానికి యువతలో విశేషమైన స్పందన రావడంతో ఇకపై దేశవ్యాప్తంగా 800 పట్టణాలు, నగరాల్లో ఈ కార్యక్రమం కొనసాగిస్తామని, కొన్ని సభల్లో మాత్రం రాహుల్ ప్రసంగిస్తారుని జైరాం రమేశ్ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాలు చైనా ఆక్రమణలోకి వెళ్లాయి. పశ్చిమాసియా సంక్షోభంతో దేశీయంగా నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయి. విదేశాంగ విధానంలో మోదీ సర్కార్ ఘోరంగా విఫలమైంది"అని జైరాం తెలిపారు. దేశభక్తి గురించి మాట్లాడే వారు ఇప్పుడు అమెరికాకు, చైనాకు లొంగిపోయారని కేసీ వేణుగోపాల్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో విద్య, పోటీ, ఉద్యోగ నియామక పరీక్షల్లో చేపట్టాల్సిన సమస్యలు, యువత లేవనెత్తిన సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలపై విద్యావేత్తలతో చర్చించి నివేదికను సిద్ధంచేసి నెల రోజుల్లోపు ఖర్గేకు సమర్పించాలని నలుగురు ముఖ్యమంత్రులను సీడబ్ల్యూసీ ఆదేశించింది. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాలను పెంచకుండా యథాతథంగా కొనసాగించాలని సీడబ్ల్యూసీ డిమాండ్ చేసింది. ఈ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని స్పష్టం చేసింది. దీనిపై తమిళనాడు శాసనసభ ఆమోదించిన తీర్మానానికి సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

### విద్య నుంచి ఉపాధికి మార్గం సుగమం చేస్తామన్న ఖర్గే

సీడబ్ల్యూసీ భేటీలో తొలుత ఖర్గే మాట్లాడారు. "మోదీ సర్కార్ గత 12 ఏళ్లలో విద్యవ్యవస్థను నాశనంచేసింది. 90 వేల పాఠశాలలు మూతబడ్డాయి. విద్య ప్రైవేటీకరణతో ఉన్నత విద్య సామాన్యులకు అందనిద్రాక్ష అయింది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్ వ్యక్తులు చొరబడ్డారు. యువతకు విద్య నుంచి నేరుగా ఉపాధి దక్కేలా కాంగ్రెస్ సమగ్ర విధానం తీసుకొచ్చే రోజు వస్తుంది. ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్ తెస్తాం"అని ఖర్గే అన్నారు.

### ప్రక్షాళన దిశగా 'సంగఠన్ సృజన్ అభియాన్'

రాబోయే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తు కార్యాచరణ, పార్టీ బలోపేతం, సంస్థాగత పటిష్టతపైనా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. తమిళనాడులో బీజేపీ వ్యూహాలను తిప్పికొట్టి ఎన్నికల తర్వాత పొత్తుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని ప్రస్తావించింది. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని ప్రక్షాళన చేసి ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనేందుకు దేశవ్యాప్తంగా 'సంగఠన్ సృజన్ అభియాన్'ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వేణుగోపాల్ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేయడం ద్వారానే భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు.



# బోడుప్పల్ బోనాలకు మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం

మేడిపల్లి, ఆగస్టు 19. ( ప్రజాతీర్పు )

బోడుప్పల్, ఆగస్టు: ఈ నెల 23న బోడుప్పల్ లో ఘనంగా నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల ప్రాముఖ్యత, ఏర్పాట్ల వివరాలను మంత్రి గారికి వివరించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డివిజన్ అధ్యక్షులు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షులు పోగుల దిలీప్ రెడ్డి, బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు భూక్యా సుమన్ , కిరణ్ కుమార్ రెడ్డి, చీరాల నర్సింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క రాములు, ధనగళ్ల యాదగిరి, గుర్రాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు.



# 9.520 కిలోల గంజాయి పట్టివేత

- రూ.4.76 లక్షల విలువైన గంజాయి స్వాధీనం.. ఏ1 నిందితుడు జైలుకు, ఏ2, ఏ3 పరారీలో

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 19

టేకులపల్లి: టేకులపల్లి మండలంలో పోలీసులు 9.520 కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి ఎస్సై కే.తిరుపతి తన సిబ్బందితో కలిసి మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో వెంకట్య తండా లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కనిపించిన స్కూటీని తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు తెలిపిన వివరాల ప్రకారం .. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.4.76 లక్షలు ఉంటుందని తెలిపారు. గంజాయి రవాణాకు ఉపయోగించిన స్కూటీ (ఠాణ 30 + 8039)తో పాటు ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఏ1 నిందితుడు టపాన్ మండల్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించడంతో జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఏ2, ఏ3 నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ దాడిలో ఎస్సై కే.తిరుపతితో పాటు కానిస్టేబుళ్లు బి.సురేష్, టీ.చక్రధర్‌రాజు, బి.భాస్కర్, ఎం.ప్రవీణ్, బి.అనంతరాములు పాల్గొన్నారు. గంజాయి పట్టివేతలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని ఇల్లందు డీఎస్పీ యు.వెంకన్నబాబు అభినందించి రివార్డు అందజేశారు.కేసు దర్యాప్తులో భాగంగా టేకులపల్లి సీఐ బత్తుల సత్యనారాయణ ఏ1 నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



# ఏజెన్సీ బంద్ విజయవంతం

- ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్

(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 19

ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన ఏజెన్సీ బంద్‌కు తాండూర్ మండలంలో సంపూర్ణ మద్దతు లభించింది. పోలీస్ కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్‌లో ఆదివాసీ అభ్యర్థులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోవడం అన్యాయమని తుడుందెబ్బ నాయకులు పేర్కొన్నారు. గతంలో అమలు చేసిన విధంగానే ఆదివాసీ అభ్యర్థులకు పోలీస్ నియామకాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బంద్ చేపట్టినట్లు తెలిపారు. తాండూర్ మండలంలోని వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు బంద్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపారు. పలువురు వ్యాపారులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌ను విజయవంతం చేశారు. బంద్‌కు సహకరించిన వ్యాపారులు, ప్రజలకు తుడుందెబ్బ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం మణికుమార్, తాండూర్ మండల అధ్యక్షులు యపాల సమ్మయ్య, మంచిర్యాల జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు కుర్సెంగ బాపురావు, జిల్లా కార్యదర్శి అరికిల శంకర్, మండల గౌరవ అధ్యక్షులు అల్లకొండ భీమయ్య, మండల ప్రధాన కార్యదర్శి బుర్స ప్రవీణ్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు పసుల ధర్మయ్య, మండల నాయకులు మండిగ చిన్నయ్య, మండిగ జగదీష్, మేడి రాజు, మండిగ పోశెట్టి, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

సిద్దిపేట ఆగస్టు 19 (ప్రజా తీర్పు)



బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇళ్ల గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓ, గృహనిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రెండవ దశలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఆయా మండలాల వారిగా గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ ప్రక్రియ యుద్ధ ప్రతిపాదకన పూర్తి చెయ్యాలని ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ ఏఈ లను ఆదేశించారు. మంజూరు చేయడంలో గెజిటెడ్ ఆఫీసర్ వెరిఫికేషన్ చాలా ముఖ్యం అని మండలాల వారిగా గెజిటెడ్ అధికారులకు కేటాయించిన గ్రామాల వారిగా వారి ప్రస్తుత ఇంటి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. పరిశీలించిన తర్వాత మీకు అందించినా లాగిన్ లో ఎంటర్ చెయ్యాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే సంబంధిత మండల ఎంపీడీవోలు మంజూరు కోసం కలెక్టరేట్ కి సమర్పించాలని సూచించారు.

# భారీ అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

- 30 క్వింటళ్ల అక్రమ పి డియస్ బియ్యం సీజ్.
- వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్.

(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 19



వేములవాడ రూరల్ మండలం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడియస్ బియ్యాన్ని వట్టెంల గ్రామం లో ఒక గుడిసెలో నిల్వ చేశారు అనే సమాచారం మేరకు గుంట ఎల్లయ్య గుడిసె లో 20 క్వింటల్లా బియ్యం ను మరియు రెండు ఆటో లో తరలిస్తున్న 10 క్వింటల్లా బియ్యం మొత్తం 30 క్వింటల్లా బియ్యం ను మరియు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. వివరాల ప్రకారం తక్కువ ధర కి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధర కు అమ్ముటకొరకు పిడిఎస్ బియ్యాన్ని నల్గొండ వైపు తరలిస్తుండగా ఇద్దరూ వ్యక్తులు వానరసి శ్రీనివాస్, మోతె భాను ప్రసాద్ మరియు గుంట ఎల్లయ్య లను అదుపులోకి తీసుకొని రెండు ఆటో లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. పిడియస్ బియ్యం పెద్ద మొత్తం లో పట్టుకున్న వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ దేవరాజు మరియు సిబ్బంది ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.



# మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం

- మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్

( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 19

మానకొండూరు బాలుర ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రోగ్రాంలో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ తరఫున 'నషా ముక్త్ భారత్ అభియాన్' ద్వారా మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మిషన్ వాత్సల్య అధికారి సాదినేని రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ఛార్జి ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఇతర ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగన్నాథ్ పల్లి వద్ద బస్‌స్టాప్‌కు సర్పంచ్ కట్టా సంధ్యారెడ్డి విజ్ఞప్తి

జుక్కల్, ఆగస్టు 19,(ప్రజా తీర్పు)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలం జగన్నాథ్ పల్లి కి బస్టాప్ మంజూరు చేయాలని శాంతాపూర్ సర్పంచ్ కట్టా సంధ్యారెడ్డి బుధవారం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ.... రాజాపూర్ ఎల్లారాం, పోచారం,శివపూర్ మరియు చుట్టు ప్రక్కల గల గ్రామస్తులకు హైదరాబాద్ కు వెళ్లాలంటే వారు బిచ్కుంద కు వెళ్లాలి అయితే బిచ్కుంద కు వెళ్లాలంటే పదిహేను కిలోమీటర్ వెళ్లాల్సి వస్తుందని. ముఖ్యంగా గ్రామాల నుండి రవాణా సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతు న్నారన్నారు. జగన్నాథ్ పల్లి మీదుగా ప్రతినిత్యం అనేక బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, ఇక్కడ బస్ స్టాప్ లేకపోవడం వల్ల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు మరియు రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే అక్కడ బస్ స్టాప్ మంజూరు చేస్తే చుట్టుప్రక్కల గ్రామస్తులకు సౌలభ్యకరంగా ఉంటుందని సర్పంచ్ కట్ట సంధ్యారెడ్డి కోరారు. వెంటనే స్పందించి జగన్నాథ్ పల్లి కి బస్టాండ్ మంజూరు చేయాలని సర్పంచ్ కట్ట సంధ్యారెడ్డి కోరారు.




# జీవో నంబర్ 97ను రద్దు చేయాలి: ఏబీవీపీ డిమాండ్

- శక్తి కాలేజీని పాలిటెక్నిక్‌తో విలీనం చేసే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ధర్నా, రాస్తారోకో

కోరుట్ల ఆగస్టు 19 (ప్రజాతీర్పు)

పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి కొత్త బస్‌స్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మడవేణి సునీల్ మాట్లాడుతూ.. జీవో నంబర్ 97 విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్ర విఘాతం కలిగిస్తోందని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శక్తి కాలేజీని పాలిటెక్నిక్ కళాశాలతో కలిపే ప్రతిపాదనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం పాలిటెక్నిక్ కళాశాల స్వయంప్రతిపత్తిని, అందుబాటులో ఉన్న వసతులను దెబ్బతీసేలా తీసుకుంటున్న చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల హక్కులకు భంగం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహదేవ్, మనీష్, రశ్విత్, శ్రీతిన్, మణితేజతో పాటు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ...

కురవి ఆగస్టు 19(ప్రజా తీర్పు విలేఖరి)



కురవి మండలం లోని మోదుగుల గూడెం గ్రామంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కురవి మండల అధ్యక్షులు కుంట యాదగిరి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మండల ఉపాధ్యక్షులు సతీష్, కార్యదర్శి బి.వీరశేఖర్,గౌరవ అధ్యక్షులు కృష్ణారావు సీనియర్ ఫోటోగ్రాఫర్ గౌస్, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు విక్రమ్, మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ.నాగరాజు,కుటుంబ భరోసా ఇన్చార్జి శేఖర్, కమిటీ సభ్యులు శంకర్,ఏ.రమేష్,యకన్న,ఉపేందర్,మహేష్,నవీన్,అజయ్, సాయి శరత్, శంకర్, కుంట ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారం డివిజన్‌లో రూ.79 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 ప్రజా తీర్పు



గాజులరామారం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో రూ.79 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేశారు. శ్రీ వెన్ ఎంక్లేవ్‌లో రూ.38 లక్షలు, సరస్వతి ఆర్కేడ్‌లో రూ.20 లక్షలు, మెట్కన్ గూడలో రూ.21 లక్షల నిధులతో మొత్తంగా ఈ పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నియోజకవర్గంలోని వివిధ కాలనీల్లో కోట్లాది రూపాయలతో అంతర్గత డ్రైనేజీలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ అదే తరహాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని కూన శ్రీశైలం గౌడ్ విమర్శించారు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా నాయకులు కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. ఈ ప్రాంతాల అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడానికి సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్‌తో పాటు కాలనీ అధ్యక్షులు మరియు సభ్యులు శ్రీధర్ గౌడ్, సోమరాజు, రాజశేఖర్ రెడ్డి, కేశవ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, భూపాల్ రెడ్డి మరియు కాలనీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగులారా మీరు చేసే యుద్ధంలో మేమే ముందుంటాము

- బీజేపీ రాష్ట్ర చీఫ్ రామచంద్రరావు ఆధ్వర్యంలో కరీంనగర్ లో ఫీజు పోరు
- లక్షలాది మంది రైతులకు మేలు చేసే డెయిరీపై కుట్రలు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 19**



ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈనెల 27 నుండి ఉద్యోగ సంఘాల జేఏసీ చేపట్టిన పోరుబాటకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చేసే యుద్ధంలో బీజేపీ సైనికులే ముందుండి పోరాడేందుకు సిద్ధమన్నారు. "ఈ యుద్ధంలో మీ కంటే ముందు మేమే ఉంటాం. పోలీసులు లాఠీచార్జ్ చేస్తే ఆ దెబ్బలు మేమే తింటాం. తూటాలు పేలిస్తే ఆ తూటాలకు మేమే బలయ్యేందుకు సిద్ధం"అ ని భరోసా ఇచ్చారు. జేఏసీలో ఒకరిద్దరు నాయకులు ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఉద్యమాన్ని వాయిదా వేయడం పరిపాటిగా మారిందని, అట్లాంటి వాళ్లను ఇకపై జేఏసీలో కొనసాగించవద్దని కోరారు. గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం, అంతకుముందు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. ఈరోజు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఫోటో గ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లను ఘనంగా సన్మానించారు. సమాజానికి ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి ఉద్యోగుల జేఏసీ పోరుబాటుకు మద్దతుగా మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి పోరుబాటుకు కార్యాచరణ రూపొందించడాన్ని స్వాగతిస్తున్నాం. ఇన్నాళ్లకైనా ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు కళ్లు తెరిచి ఉద్యోగ, ఉపాధ్యాయులు పడుతున్నబాధలను గుర్తించి పోరుబాటకు సిద్ధమైనందుకు సంతోషంగా ఉంది. భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యోగ సంఘాల జేఏసీకి సంఘీభావం ప్రకటిస్తున్నాం. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్ల పరిస్థితి దారునంగా ఉంది. పీఆర్సీని అమలు చేయడం లేదు. హెల్త్ కార్డులు పని చేయడం లేదు. 6 డీఏలు పెండింగ్ లో ఉన్నాయి. ఉద్యోగులకు రావాల్సిన దాదాపు 2 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లుల బకాయిలు చెల్లించడం లేదు. ఇప్పటికీ 317 జీవో బాధితులకు న్యాయం చేయలేదు. ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసులను అమలు చేస్తామని హామీని మర్చిపోయారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత స్కీంను అమలు చేస్తామన్న హామీకి దిక్కు లేదు.వీటికోసం పైరవీలు చేస్తే సరిపోదు.. పోరాడితే సమస్యలు పరిష్కారమవుతాయని నేను మొదటి నుండి చెబుతూనే ఉన్నాను. కానీ రెండున్నరేళ్లుగా పట్టించుకోని జేఏసీ నాయకులు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి ఉద్యమించేందుకు సిద్ధం కావడం అబినందనీయం. అయితే ఉద్యోగ జేఏసీ సంఘాలు కార్యాచరణ ప్రకటించడం, ప్రభుత్వం తూతూ మంత్రంగా హామీ ఇవ్వగానే రద్దు చేసుకోవడం అలవాటుగా మారింది. ఆనాడు కేసీఆర్ పాలనలో, ఈనాడు కాంగ్రెస్ పాలనలోనూ అట్లనే వ్యవహరించాయి. రెండూ మోసపూరిత పార్టీలే. ఉద్యోగులు పదవీ విరమణ రోజే బెన్ ఫిట్స్ అన్నీ చెల్లిస్తామని మోసం చేశారు. రిటైర్డ్ బెన్ ఫిట్స్ అందక చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలన్నీ చెల్లిస్తామన్నారు. ఆ బకాయిల కోసం సెక్రటేరియట్ చూట్టూ తిరుగుతున్నారు. ఆ రెండు పార్టీల మాటలు నమ్మితే మోస పోతారు. అందుకే కాంగ్రెస్ మాటలు నమ్మొద్దు. మీ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడండి. జేఏసీ నాయకులారా మీరు రాజీ పడొద్దు. కాంప్రమైజ్ అయ్యే నాయకులను జేఏసీలో కొనసాగనీయొద్దు. బలమైన జేఏసీ నాయకత్వాన్ని ఎన్నుకోండి. మీ సొంత లాభం కోసం ప్రభుత్వంతో చర్చలని చెప్పి మీ సొంత పనులు పూర్తికాగానే ఉద్యమాన్ని వాయిదా వేసే వాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి. ఎందుకుంటే ఉద్యోగుల కోసం నిజాయితీగా పోరాడింది బీజేపీ. 317 జీవోపై ఉద్యోగుల పక్షాన యుద్ధం చేసి జైలుకు పోయింది మేం. లాఠీ దెబ్బలు తిని, రక్తం చిందించింది మా బీజేపీ కార్యకర్తలు. అందుకే చెబుతున్నా ఉద్యోగుల సమస్యలపై మీరు చేసే పోరాటానికి చివరిదాకా అండగా ఉంటాం. ఫీజు రీయంబర్స్ మెంట్ అమలు కోసం విద్యార్థుల పక్షాన యువ మోర్చా పోరాడుతోంది. రేపు వేలాది మందితో కరీంనగర్ లో నిర్వహించే ఉద్యమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పాల్గొనబొతున్నారు. ప్రభుత్వ పతనం ఉద్యోగ సంఘాల ఉద్యమాల నుండే మొదలవుతుంది. గతంలో ఎన్నో ప్రభుత్వాలను ఉద్యమాలతో దించిన చరిత్ర జేఏసీకి ఉంది. ఉద్యోగ సంఘాల ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్రంలో అన్ని సంఘాలు, నాయకులు, కవులు, కళాకారులు, కుల సంఘాలన్నీ ఏకమై కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో చేసిన మోసాలపై ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లాలని కోరుకుంటున్నా. ఉద్యోగులు, ఉపాధ్యాయులతోపాటు ఇచ్చిన హామీల అమలు కోసం చేస్తున్న పోరాటాలకు బీజేపీ పూర్తి మద్దతివ్వడమే కాకుండా అవసరమైతే మీకు తోడుగా మేం కూడా ఉద్యమించేందుకు సిద్దంగా ఉన్నాం.కరీంనగర్ డెయిరీ విషయంలో రాజకీయ కోణంలో చూడొద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నా. సాఫీగా సాగుతున్న కరీంనగర్ డెయిరీ ని దెబ్బతీసి వాళ్ల ఆస్తులపై కన్నేయడం సరికాదు. లక్షలాది మంది రైతులకు మేలు చేసే సంస్థ. కక్ష సాధింపు చర్యలు సరికాదు. ఏదో ఒక పేరుతో బాగా నడిచే కరీంనగర్ డెయిరీని అప్రదిష్టపాల్జేసి రైతులకు అన్యాయం చేయాలని చూడటం దుర్మార్గం. ఒక వ్యక్తిని లక్ష్యం చేసుకుని వ్యవస్థను దెబ్బతీయడం దారణం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రత్యేకంగా ఈ డెయిరీపై ద్రుష్టి పెట్టాలి. న్యాయం చేయాలి. ప్రభుత్వం పక్షాన సాయం చేయకపోయినా ఫరవాలేదు.. దయచేసి అన్యాయం చేయొద్దని కేంద్ర మంత్రి బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.



## డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను పరామర్శించిన బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 19 ప్రజా తీర్పు ప్రతినిధి**

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను నర్సంపేటలోని తన నివాసంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు పరామర్శించారు. పరామర్శించిన అనంతరం పెండ్యాల రాజు మాట్లాడుతూ బీసీ ఉద్యమ నాయకుడు నర్సంపేట నియోజకవర్గంలో బీసీ లను ఏకతాటి పైకి తీసుకుని రావడానికి అనునిత్యం బీసీ ల హక్కుల కోసం పోరాడే బీసీ ఉద్యమ నాయకుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ అని అన్నారు. ఇటీవల బెంగళూరులో జరిగిన అఖిల భారత జాతీయ 11వ బీసీ మహాసభల కార్యక్రమంలో పాల్గొన్న డ్యాగల శ్రీనివాస్ ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోవడంతో తలకు మరియు కాలుకు గాయాలు కావడం దురదృష్టకరమని బాధాకరం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా డ్యాగల శ్రీనివాస్ కోలుకుని బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాజు తో పాటు అంద్రు రత్నాకర్, తప్పెట లక్ష్మినారాయణ లు డ్యాగల శ్రీనివాస్ ను పరామర్శించారు.



## తాండూర్‌లో ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 19**

187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాండూర్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెండాను తాండూర్ మండల సీనియర్ ఫోటోగ్రాఫర్ సబ్బని సమ్మయ్య చేతుల మీదుగా ఆవిష్కరించి ఎగురవేశారు. అనంతరం మరో సీనియర్ ఫోటోగ్రాఫర్, మాజీ జడ్పీటీసీ సాలిగామా బానయ్య కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ సబ్బని సమ్మయ్య 1989లో బ్లాక్ అండ్ వైట్ ఫోటోగ్రఫీతో ప్రారంభించి నేటి డిజిటల్, ఏఐ ఫోటోగ్రఫీ వరకు 37 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న ప్రస్థానాన్ని అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. ఆయన అనుభవం, సేవలు నేటి ఫోటోగ్రాఫర్లకు ఆదర్శప్రాయమని పేర్కొంటూ తాండూర్ మండల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ తరఫున చిరు జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు మేడిపల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శోభన్, కోశాధికారి రమేష్, గౌరవ అధ్యక్షుడు సబ్బని సమ్మయ్య, సాలిగామా బానయ్య, సబ్బని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఎస్.కే. రజయుద్దీన్, షేక్ మోయిన్, పుప్పాల సురేష్, పెద్దబోయిన రవి, రంజిత్, సుమన్, షారుఖ్, ప్రసాద్, బాణేష్, సుధాకర్, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విమర్శలకు ప్రజా సేవతోనే సమాధానం: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్

**టేకులపల్లి, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**



రేగా కాంతారావుపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలకు ప్రజా సేవతోనే సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్ అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న రేగా కాంతారావు రాజకీయ స్థాయిని సోషల్ మీడియాలో వచ్చే పోస్టులు, విమర్శలు నిర్ణయించలేవని పేర్కొన్నారు. ప్రజలతో ఉన్న అనుబంధం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన సేవలే నాయకుడికి అసలైన గుర్తింపును తీసుకువస్తాయని అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, పదవులు వచ్చిపోతుంటాయని తెలిపారు. చివరకు ప్రజల తీర్పే అంతిమమని, ప్రజల కోసం పనిచేసే నాయకులకు ప్రజలే అండగా నిలుస్తారని బొమ్మెర్ల వర ప్రసాద్ పేర్కొన్నారు.

## ఎకిన్‌పూర్‌లో రోడ్డు ఇదా.. బురద మడుగా?

- వర్షం పడితే మట్టి చెరువుగా మారుతున్న ప్రధాన రహదారి
- ప్రజల ఇబ్బందులు పట్టించుకోని పాలకులు, అధికారులపై బీజేపీ నేత ఎర్ర రాజేందర్ ఆగ్రహం

**కోరుట్ల ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**



కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఎకిన్‌పూర్‌లో ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిన ప్రతిసారి రహదారిపై గుంతల్లో నీరు నిలిచి మట్టి, బురదగా మారుతోంది.దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.పిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పాలకులు, అధికారులు మారుతున్నప్పటికీ ఎకిన్‌పూర్ రోడ్ల పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదని బీజేపీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ విమర్శించారు. అభివృద్ధి మాటల్లో కాకుండా ప్రజలకు ఉపయోగపడే విధంగా రోడ్లపై కనిపించాలని అన్నారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే ఎకిన్‌పూర్ రహదారిని పరిశీలించి, తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వతంగా నాణ్యమైన రోడ్డు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, వర్షపు నీరు నిలిచే ప్రాంతాల్లో తగిన చర్యలు చేపట్టాలని కోరారు."ఎకిన్‌పూర్‌లో రోడ్డు ఎప్పుడు వేస్తారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎర్ర రాజేందర్ పేర్కొన్నారు. ఎకిన్‌పూర్ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన కోరారు.



## ప్రైమరీ విద్యార్థులకు వర్క్‌బుక్స్, ఆటవస్తువులు

- ప్రభుత్వం అందించిన విద్యా సామగ్రి పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్

**కోరుట్ల, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ (గడి) ప్రీ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించిన వర్క్‌బుక్స్, ఆటవస్తువులను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి, ఆటవస్తువులు వారి అభ్యసనతో పాటు సృజనాత్మకతను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఆటల ద్వారా నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచడంలో ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు పూర్ణచందర్, ధనలక్ష్మి, సుమలత, రాజ్‌కుమార్, శ్రీనివాస్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ప్రసన్న పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ...గత చరిత్రకు సాక్షి

- ఫోటో, వీడియో జర్నలిస్టుల సేవలు అమూల్యం
- బీజేపీ అధికారంలోకి వస్తే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 19**



"ఫోటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు. ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫోటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు, గత చరిత్రకు, వర్తమాన కాలానికి సాక్షి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల సేవలను కొనియాడారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో, వీడియో జర్నలిస్టులందరికీ హ్రుదయ పూర్వక శుభాకాంక్షలు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫోటో చెబుతుంది. లక్ష అక్షరాల సారాంశాన్ని ఒకే ఒక్క 'చిత్రం' ఆవిష్కరిస్తుంది. ఫోటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు... ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫోటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు... కాలానికి సాక్షులుగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిజాన్ని చూపించడం ఎంతో ముఖ్యం. మాలాంటి నాయకులు ప్రసంగిస్తారు... ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి... కానీ ఆ నిర్ణయాల ప్రభావాన్ని ప్రజల జీవితాల్లో కెమెరా ప్రపంచానికి చూపిస్తుంది. సభలో తీసిన ఒక ఫోటో, గ్రామంలో తీసిన ఒక ఫోటో, ప్రజల సమస్యను చూపించే ఒక ఫోటో---ప్రభుత్వాలపై బాధ్యతను గుర్తు చేస్తాయి అన్నారు.ఒక ఫోటో, ఒక వీడియో ప్రభుత్వాన్ని ప్రశ్నించగలదు. చేసిన మంచి పనులకు వెన్నున్నుగా నిలిచే సాక్ష్యంగా నిలవగలదు. ఫోటోగ్రఫీ విమర్శించే శక్తి మాత్రమే కాదు... మంచి పనిని గుర్తించే శక్తి కూడా. ఫోటోగ్రాఫర్‌కు, వీడియో గ్రాఫర్ కు కావాల్సింది కెమెరా మాత్రమే కాదు. "కెమెరా చేతిలో ఉండటం వేరు... కెమెరా వెనుక బాధ్యత ఉండటం వేరు. ఏది చిత్రీకరించాలి? ఏ క్షణాన్ని ప్రజలకు చూపించాలి? బాధలో ఉన్న వ్యక్తి గౌరవాన్ని ఎలా కాపాడాలి? నిజాన్ని వక్రీకరించకుండా ఎలా చూపించాలి?..అనే అంశాలు చాలా ముఖ్యం. సోషల్ మీడియా యుగంలో మీపై మరింత బాధ్యత పెరిగింది. ఒక ఫోటో, ఒక బైట్ నిమిషాల్లో ప్రపంచమంతా చుట్టేస్తుంది. వైరల్ కావడం కంటే నిజం ముఖ్యమనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏఐ యుగంలో ఫోటోలు, వీడియోల మార్ఫింగ్ పై అప్రమత్తంగా ఉండాలి. నిజం చెప్పాలంటే మనం జీవితంలో ఎన్నో కోల్పోతాం. మనతో ఉన్న వాళ్లంతా ఏదో ఒకరోజు దూరమవుతారు. ఇల్లు, వయసు, ఊరు కూడా మారొచ్చు. కానీ ఫోటో మాత్రమే చెబుతుంది. "ఇదిగో ఒకప్పుడు మనం ఇలా ఉన్నాం"అని.బాధాకరమేందంటే దేశంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో, వీడియో జర్నలిస్టులు పడుతున్న బాధలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఉండటానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించుకోలేక, చాలీ చాలని జీతాలు నెట్టుకొస్తున్నరు. కొద్దిమంది మినహా చాలా మీడియా సంస్థల యాజమాన్యాలు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నాయి.ప్రభుత్వం సైతం వారిని ఆదుకోకపోవడం బాధాకరం. రోగమొచ్చి ఆసుపత్రిలో చేరితే చికిత్స చేసుకునే స్థోమత ఉండటం లేదు. వారికి ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదు. వారికి కనీస వేతనాల్లేవు. ఉద్యోగ భద్రత లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వారికి ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లను కూడా కట్టించి ఇవ్వాలని, ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. ప్రజలకు మంచి చేసేందుకు పాటుపడుతున్న ఫోటో, వీడియో జర్నలిస్టులకు నేనెప్పుడూ అండగా ఉంటా. నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తా. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు, ఇండ్లు కూడా నిర్మించి ఇస్తాం. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏ జబ్బు వచ్చినా ఉచితంగా చికిత్స చేసుకునేలా హెల్త్ కార్డులిస్తాం. వారికి కనీస వేతనాలుసహా జీవన ప్రమాణాల మెరుగు కోసం అవసమైన అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించినలిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

- డాక్టర్ తుకారం రాథోడ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 19**

టేకులపల్లి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ బుధవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ సేవలు, రోగుల నమోదు, మందుల లభ్యత, ల్యాబొరేటరీ సేవలు, ప్రసూతి, ఇతర వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు.ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత మెరుగ్గా, సకాలంలో అందేలా వైద్యులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి బాధ్యతాయుతంగా వైద్య సేవలు అందించాలని, రికార్డులు, రిజిస్టర్లను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రి పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్య సేవల నాణ్యతను మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్, వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగభూషణం, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీతమ్మ, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి బట్టు పున్నమయ్య, సూపర్వైజర్లు,గుజ్జ విజయ కౌసల్య సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు నీడలా వెన్నంటి ఉంటుంది పీఆర్ ముదిరాజ్ సేవా సమితి

- వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్

**నర్సంపేట టౌన్ ఆగస్టు 19 ప్రజా తీర్పు**

దుగ్గొండి మండలంలి లితిమ్మంపేట గ్రామం

ఇటీవల కాలంలో నిరుపేద కుటుంబానికి చెందిన భూమ సమ్మక్క అనారోగ్య రీత్యా మరణించిన నేపథ్యంలో లిపిఆర్ ముదిరాజ్ సేవా సమితి గ్రామ బాధ్యులు సోనబోయిన రాజు , జట్టబోయిన రాజు ముదిరాజ్ సూచన మేరకు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పెసరు రాజన్న ముదిరాజ్ ఆదేశానుసారం బాధ్యులు పులి సదానందం ముదిరాజ్ తాళ్ళ రవీందర్ మండల బాధ్యులు జటబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు దండు రవి దండు నర్సయ్య తెప్ప రాంబాబు సమక్షంలో బాధ్యత కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేయనైనది అనంతరం జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ మాట్లాడుతూ ముదిరాజులు ఆర్థికంగా ఎదిగి నిరుపేద కుటుంబాలకు దాన ధర్మంలో ముందు ఉండాలని కుల బంధువులకు సూచించారు ఈ సందర్భంగా కీర్తి శేషులు సమ్మక్క కూతుళ్ళు కవిత కృష్ణమూర్తి జటబోయిన రజతరాజు లు సహాయం చేసిన పెసరు రాజన్న మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులి సదానందం వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్. మండల గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ మండల అధ్యక్షుడు జటబోయిన రాజేందర్ గ్రామ అధ్యక్షులు సోనబోయిన రాజు గౌరవ సలహాదారులు జట్టబోయిన రాజు ముదిరాజ్ గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు దండు నర్సయ్య దండు రవి మాజీ అధ్యక్షులు తెప్ప రాంబాబు దేవస్థాన కమిటీ మెంబర్ బాషబోయిన సురేష్ గ్రామ కుల పెద్దలు మేక నవీన్ మేక రాజయ్య జట్టబోయిన రవి ముదిరాజ్ బాశబోయిన వేణు భూమ రంజిత్ , సాంబయ్య దండు సతీష్ మేక మల్లయ్య భాషబోయిన నరేష్ ముదిరాజ్ దండు రమేష్ గంగరబోయిన నవీన్ దండు చిరంజీవి ముదిరాజ్ సేవకులు పాల్గొన్నారు.



## 28వ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ ఇవ్వాలని బస్తీ వాసుల ఖాళీ బిందెలతో నిరసన

- ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మిషన్ భగీరథ పైప్ లైన్ మాత్రం ఇవ్వడం లేదు
- మిషన్ భగీరథ పైప్ లైన్ వెంటనే ఇవ్వాలి 28వ వార్డు హనుమాన్ బస్తీ ప్రజల డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని హనుమాన్ బస్తి 28వ వార్డు ప్రజల ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది అనంతరం బస్తీ ప్రజలు మాట్లాడుతూ ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ ను కేవలం వన్ టౌన్ వెనకాల గల గల్లీలో ఇవ్వకపోవడం అనేది చాలా బాధాకరమని మా గల్లీని మాత్రమే చిన్నచూపు చూస్తున్నారని గతంలో పైపులైన్ ఇవ్వకుండా తవ్వి వదిలి పెట్టడం వల్ల చిన్నపిల్లలు పెద్దవారు ముసలివారు పడుతున్నారని ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు కంప్లైంట్ చేసినా కూడా పైపులైను ఇవ్వలేదని ఆ గుంతలు కూడా మా డబ్బులతోనే కుడుపుకోవడం జరిగిందని కావున 28వ వార్డులోని ప్రజలను దృష్టిలో పెట్టుకొని మాకు మిషన్ భగీరథ పైప్లైన్ ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాం లేని ఎడల 28వ వార్డులోని హనుమాన్ బస్తి ప్రజలు ఈ గల్లీలోనే కాదు మున్సిపల్ కార్యాలయం ముందు, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు కూడా ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో, పసులేటి వెంకటేష్, చేను విజయ, మాటేటి రాజ్యలక్ష్మి, మాటేటి రాధా, పసులేటి రాధ, ముదురు కోళ్ల రాజవ్వ, ముద్ర కోళ్ల లావణ్య, ఖమ్మం భూదేవి, నాగిశెట్టి రాణి, నాగిశెట్టి రమా ఇప్పకాయల రాజేశ్వరి, కలగనూరి సరిత, మాటేటి స్వరూప, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది

# గీతంలో ఘనంగా ఫార్మకాలజీ దినోత్సవం

- అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్

**పటాన్ చేరు, ఆగస్టు 19 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), 'మెరుగైన ఆరోగ్యం కోసం ఔషధ ఆష్కరణను ప్రోత్సహించడం' అనే ఇతివృత్తంతో రెండవ జాతీయ ఫార్మకాలజీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారతీయ ఫార్మకాలజీ వ్యవస్థాపకుడైన కల్నల్ ఆర్.ఎన్.చోప్రాను స్మరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధ ఆవిష్కరణను ముందుకు తీసుకెళ్లడంలో, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఫార్మకాలజీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా చాటింది హైదరాబాదులోని సీఎస్ఐఆర్–ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ–అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. 'ఔషధ ఆవిష్కణలో ప్రీక్లినికల్ ఫార్మకాలజీ: అంతర్దృష్టులు, సవాళ్లు, పురోగతులు, అవకాశాలు' అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఔషధ ఆవిష్కణ, ప్రీక్లినికల్ నమూనాలు సమర్థత, భద్రత, ఎక్స్ పోజర్, అభివృద్ధి చెందుతున్న విధానాలు, పరిశోధనను సమర్థవంతమైన మందులుగా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. వర్ధమాన ఫార్మసిస్టులు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని, శ్రేష్ఠతను సాధించాలని, ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఆరోగ్య సంరక్షణకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మకాలజిస్టుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మెరుగైన ఆధారాలు, మెరుగైన నిర్ణయాలు, వేగవంతమైన అనువాదం, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడమే అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. 'ఔషధ ఆవిష్కరణను మెరుగైన ఆరోగ్యం కోసం ఆధారాలుగా మార్చే వారధియే ప్రీక్లినికల్ ఫార్మకాలజీ' అని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలలో భాగంగా, ఫార్మకాలజీ, ఔషధ ఆవిష్కరణకు సంబంధించిన అంశాలపై ఒక ఈ–పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన 120కి పైగా ఈ–పోస్టర్లను పరిశీలించి, వాటిలో మూడు అత్యుత్తమైన వాటిగా ఎంపిక చేసి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు జ్ఞాపికలు, ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లపై అవగాహన పొందడానికి ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది. బీ.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థిని రిధిమ స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభం కాగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సోనియా రాణి స్వాగతోపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, కార్యక్రమ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఫార్మకాలజీ ప్రాముఖ్యతను ఈ వేడుక పునరుద్ఘాటించింది.



## ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) ఆగష్టు19**

మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు 4 డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంజిపల్లి నర్సింగ్ పాల్గొని మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ప్రతి గ్రామ, మండల పట్టణ ప్రాంతాలలో సంక్షేమ సంఘం కమిటీ వేస్తూ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంఘంలో ఒక్కరు ఉన్న ఎక్కడున్నా సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ మనకు జరిగే అన్యాయాల పైన పోరాటాలను కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాల సాధన ఉద్యమలలో ప్రతి ఒక్కరు ముందుండాలని భవిష్యత్ కార్యక్రమాలలో సమిష్టిగా సంఘాన్ని బలోపేతం చేయాలని వారు అన్నారు. కరెన్సీ నోట్ల పైన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఫోటోను ముద్రించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు తరాలకు అందించడం కొరకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను వారు చేసిన పోరాటాలు త్యాగాలను విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో ఒక సబ్జెక్టుగా చేర్చాలని ఈ సందర్భంగా వారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరారు అనంతరం నాల్గవ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు సమాజంలో జరుగుతున్న సంఘటనల పైన మన సంఘాన్ని వేదికగా చేసుకొని పోరాటానికి సిద్ధం కావాలని వారు కోరారు. సంఘం బలోపేతం కొరకు ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం పొందుతూ జిల్లావ్యాప్తంగా విస్తరించేలా కృషి చేయాలని కోరారు అనంతరం ఎస్. సి సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులుగా కే వినయ్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మామిడి నాగరాజు, కార్యదర్శిగా భోగి శంకర్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా జాగిరి రాజేష్, ను ఎన్నుకోవడం జరిగిది. ఈ సమావేశంలో యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం, సంక్షేమ సంఘం జిల్లా నియోజకవర్గ నాయకులు డి మురళి, పి సారయ్య, ఎం శ్యాముల్, కె.వినయ్ ప్రశాంత్, పి కిరణ్ కుమార్ ఏ కాంతయ్య, బి శంకర్, ఎం నాగరాజు, జె రాజేష్, ఎం భీమయ్య, డి రత్నయ్య డి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ఆగునున్న ఉచిత ప్రభుత్వ పార్థివ వాహన సేవలు




**నర్సంపేట టౌన్ ఆగస్టు 19 ప్రజా తీర్పు**

తెలంగాణ రాష్ట్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేద మధ్యతరగతి ప్రజల్లో ఎవరైనా చనిపోయినట్లయితే అట్టి మృతదేహాన్ని ఇంటికి తీసుకువెళ్లాలి అంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న విషయం. ఇదే అవకాశంగా భావించి ప్రైవేట్ అంబులెన్సులు అధిక మొత్తంలో డబ్బులు తీసుకుంటున్న క్రమంలో అప్పటి ప్రభుత్వం 2016 నవంబర్లో ఈ పార్థి వ వాహనాల సేవలను రాష్ట్రవ్యాప్తంగా 50 వాహనాలతో అందుబాటులోకి తీసుకువచ్చింది .. ఈ నిర్వహణ బాధ్యతను ఒక ప్రముఖ కార్పొరేట్ సంస్థకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెండర్ ద్వారా అప్పగించి నిర్వహిస్తుంది. అట్టి పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతగానో అండగా నిలుస్తున్న పార్థివ వాహనాల సర్వీసులు ఇకపైన నిలిచిపోయే ప్రమాదం ఉన్నట్లు సమాచారం... గత రెండు సంవత్సరాలుగా పార్థివ వాహనాల నిర్వహణ సంస్థకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానందున వాహనాల సిబ్బందికి జీతం మరియు డీజిల్ వాహన నిర్వహణ ఖర్చులకు నిధులు విడుదల కాలేదు. దానివల్ల సేవలను కొనసాగించడం చాలా కష్టతరంగా మారింది. ఈ వాహనాలలో పని చేసే సిబ్బంది సైతం చాలా పేద మధ్యతరగతి కి చెందినవారు వారికి సైతం నెల నెల రావలసిన జీతాలు సరైన సమయంలో ఇవ్వడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది .ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ పో రుగు సేవల ద్వారా సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తామని కేవలం ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతుంది ఇట్టి విషయాన్ని నిర్వహణ సంస్థ అధికారులు చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం నుండి నిధులు సమకూర్చడంలో గత కొద్దికాలం నుండి జాప్యం జరుగుతుండదముతో వాహన మరమ్మతులకు మరియు సిబ్బంది సకలంలో జీతాలు చెల్లించలేని పరిస్తితుల్లో చివరికి నిర్వహణ సంస్థ ప్రభుత్వానికి ఒక నెల నోటీస్ ఇచ్చినట్టు మరియు వాహన సేవలు సెప్టెంబర్ 1వ తేదీ నుండి పూర్తిగా నిలిచిపోయే స్థాయికి వెళ్లనున్నట్టు కీలక సమాచారం . ఇదే తరహాలో 108 మరియు 102 నిర్వహణలకు కూడా నిధుల విడుదలలో జాప్యం జరుగుతుందని, వాటి నిర్వహణ కూడా భవిష్యత్తులో కష్టతరంగా మారుతుందని ఉద్యోగస్తులు అధికారులు తెలుపుచున్నారు.. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఇటువంటి సేవలను గుర్తించి వారు వారి అప్తులను కోల్పో యి దుఃఖ సాగరంలో ఉన్న సందర్భంలో వారిని ప్రైవేట్ అంబులెన్స్ నిర్వాహకుల చేతుల్లో పడి అర్థికంగా భారం పడకుండా సరైన సమయంలో నిధులు విడుదల చేసి ఈ పార్థివ వాహన సేవలను కొనసాగించవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నారు.

# సైబర్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చోరీకి గురైన 102 ఫోన్ల్ బాధితులకు అప్పగింత...
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 19**




సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరి గురైన 102 మొబైల్ ఫోన్లను ( సుమారు 21 లక్షల విలువగల ) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు కానిస్టేబుల్ లతో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2024 ( 4.5 కోట్ల విలువగల ) ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందనిఅన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. దొంగిలించిన ఫోన్లను నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ సి ఈ ఐ ఆర్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ ఎం ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లో రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ ఇన్స్పెక్టర్ టీం ను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ అందజేశారు.

### సైబర్ మోసాలపైప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెరిగిన సాంకేతిక పరిజ్ఞానికి అనుగుణంగా సైబర్ మోసగాళ్లు వివిధ రూపాల్లో ప్రజలను బురిడి కొట్టించి డబ్బులు దండుకుని మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వాటిపై అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫేక్ ఫోన్ కాల్స్ కు స్పందించకపోవడమే మంచిదని, ఇంటర్నేషనల్ కాల్స్, కొత్త నంబర్ల నుంచి ఫోన్ వస్తే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అజ్ఞాత వ్యక్తుల కు ఎలాంటి వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సూచించారు. ఒకవేళ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైం హెల్ప్ లైన్ నంబర్ 1930 ఫోన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాధితులు తమ యొక్క ఫోన్ పోయినా విధానాన్ని వారు ఫోన్ పోయినప్పుడు అవలంబించిన విధానాన్ని తెలియజేశారు.సాంకేతికతను ఉపయోగించి పోయిన సెల్ఫోన్లను తిరిగి కనిపెట్టి తమకు ఇచ్చినందుకు బాధితులు ఎస్పీ చాలా ఆనందంతో కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సైబర్ క్రైమ్ ఎస్.ఐ కృష్ణ , టీం హెడ్ కానిస్టేబుల్ మహుముద్, కానిస్టేబుల్లు మల్లేశం,అజర్, అనూష, ప్రశాంత్, పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేయాలి

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 19**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నో మ్యాపింగ్, అనమలిస్ ఓటర్లకు భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చట్టసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముసాయిదా ఓటరు జాబితా, జిల్లాల వారీగా గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ వివరాలు, నోటీసులు జారీ, తదనంతరం విచారణ నిర్వహించే ప్రక్రియపై అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నో మ్యాపింగ్, అనమలిస్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనంగా 395 మంది ఎ.ఈ.ఆర్.ఓ. లను కేటాయించి, వారికి కొత్త లాగిన్లు ఏర్పాటు చేసి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసి,



నిర్ణీత విధానంలో విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 1 లక్ష 70 వేల 967 మ్యాపింగ్ కాని, అనామలీస్ ఓటర్లకు నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు, సంబంధిత సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి నోటీసుల జారీ, విచారణ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ నిర్మాణానికి సహకరిస్తా...

- మాజీమంత్రి టి. జీవన్ రెడ్డి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 19.**

అల్లిపూర్ గ్రామ గంగపుత్రుల సంఘ సభ్యులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి నివాసంలో గంగపుత్ర ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించే విదంగా చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తా కులవృత్తిపై ఆధారపడి జీవనం మనకు ప్రదానం గంగమ్మ దేవాలయం నిర్మాణం గంగమ్మ తల్లి గంగపుత్ర సోదరులకు ఆరాధ్య దైవం అని ఏ గ్రామ పరిధి అయిన ఆ గ్రామ పరిధిలో చెరువులు కుంటలు అన్నీ కూడా మత్స్య కారుకులకు చెందే విదంగా చట్టాన్ని రూపొందించడం జరిగింది.చేప విత్తనం ప్రధానం చేప విత్తనం సకాలంలో పంపిణీ చేయకపోవడం తో ఆశించిన ఫలితాలు రావడం లేదు.జగిత్యాల జిల్లా లో 700 చెరువులకు కేవలం 200 చెరువుల్లో మాత్రమే చేప విత్తనం పంపిణీ చేశారు. చెరువు శిఖం పరిధికి అనుగుణంగా ప్రభుత్వం నగదు రూపేణ మత్స్యకార సొసైటీల కు అందజేయాలి. టెండర్ దారులతో చేప నారు పంపిణీలో జాప్యం జరుగుతోందని మత్స్య కారుల సహకర సంఘాలకు ప్రభుత్వం నగదు అందజేస్తే సకాలంలో చేప నారు పోసుకుంటారని అన్నారు.గంగమ్మ గుడి నిర్మాణానికి సహరిస్తామని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.



## ఆలయ ప్రతిష్ట లో ఎమ్మెల్యే దంపతులు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 19.**

జగిత్యాల మండలం అంతర్గం గ్రామంలో హనుమాన్ దేవాలయం లో శ్రీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు,కుటుంబ సభ్యులు. నా స్వస్థలం అయిన ఈ పవిత్రమైన హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మిక అనుభూతిగా ఉంది అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.. ఈ కార్యక్రమాన్ని శ్రీమాన్ నంబి వేణు గోపాల చార్య కౌశిక పర్యవేక్షణ లో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన స్వామి వారికి గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులందరికీ నా హృదయపూర్వక అభినందనలు.హనుమంతుడు భక్తికి, ధైర్యానికి, సేవా భావానికి, నిస్వార్థ త్యాగానికి ప్రతీక. శ్రీరాముడి పట్ల ఆయన చూపిన అచంచలమైన భక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం. నేటి యువత హనుమంతుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ, నిజాయితీ, సేవా భావంతో ముందుకు సాగాలి.ఆలయాలు కేవలం పూజలు చేసే స్థలాలు మాత్రమే కాదు, అని సమాజంలో ఐకమత్యాన్ని, సాంస్కృతిక విలువలను పెంపొందించే కేంద్రాలు. ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ,మండల నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా?

రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో..





రక్తంలో ప్లేట్‌లెట్స్ వేగంగా పెంచే పండు ఏదో తెలుసా? ప్లేట్‌లెట్లు.. రక్తం గడ్డకట్టడానికి, రక్తస్రావం ఆపడానికి, గాయాలు వేగంగా మానడానికి సహాయపడతాయి. రక్తంలో తక్కువ ప్లేట్‌లెట్లు ఉండటం చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఇవి రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని దెబ్బతీస్తాయి. రక్తంలో ప్లేట్‌లెట్లు తక్కువగా ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే ప్లేట్‌లెట్లను పెంచడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. డెంగ్యూ బారిన పడిన వారిలో ఈ సమస్య సర్వసాధారణం. డెంగ్యూ రోగుల్లో ప్లేట్‌లెట్లు అకస్మాత్తుగా తగ్గుతాయి. ఇది రోగికి ప్రాణాంతకం కావచ్చు. ఈ సమస్యను మందులతో తాత్కాలికంగా తగ్గించగలిగినప్పటికీ.. దీర్ఘకాలిక శ్రేయస్సు కోసం సరైన ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ సమయంలో కొన్ని ఆహారాలు తీసుకోవాలి. కొందరు ఈ టైంలో బొప్పాయి తినాలని అంటుంటారు. మరికొందరు కివి రక్తంలో ప్లేట్‌లెట్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని అంటుంటారు. కానీ ఏది వాస్తవానికి ప్రభావవంతంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం.. విటమిన్ సి

### కివిజి

ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడం ద్వారా రక్త నాళాల బలాన్ని కాపాడుతుంది. కివిలో ఫోలేట్ ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాలు,ప్లేట్‌లెట్ల ఉత్పత్తికి సహాయపడుతుంది. రక్తం ఏర్పడటంలో ఫోలేట్ పాత్ర చాలా కీలకం. కివిలో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ప్లేట్‌లెట్లను ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. కివి జీర్ణక్రియకు సహాయపడుతుంది. జీర్ణక్రియ, పోషకాల శోషణకు సహాయపడే ఆక్టినిడిన్ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. తద్వారా రక్త ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుంది. కివి తినడం వల్ల జ్వరం తర్వాత కోలుకోవడానికి సహాయపడే పొటాషియం, ఫైబర్‌ను అందిస్తుంది. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్లు అధికంగా ఉంటాయి. కివి వాపును తగ్గిస్తుంది. ఇది ఎముక మజ్జ బాగా పనిచేయడానికి, ప్లేట్‌లెట్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది.



### బొప్పాయిజి

బొప్పాయిలో విటమిన్ సి కూడా సమృద్ధిగా ఉంటుంది. కానీ కివి కంటే కొంచెం తక్కువ. డెంగ్యూ సమయంలో ప్లేట్‌లెట్లను పెంచడంలో బొప్పాయి ఆకుల రసం ప్రభావవంతంగా ఉంటుంది. బొప్పాయిలో బీటా-కెరోటిన్, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇన్ఫెక్షన్ల నుంచి వేగంగా కోలుకోవడానికి సహాయపడతాయి. బొప్పాయిలోని పపైన్ ఎంజైమ్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది, తద్వారా శరీరం పోషకాలను సరిగ్గా ఉపయోగించుకుంటుంది. ప్లేట్‌లెట్లను పెంచుతుంది. బొప్పాయిలో నీటి శాతం అధికంగా ఉంటుంది. ఇది నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. మొత్తం కణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. బొప్పాయిలోని కైమోపాపైన్, పపైన్ అనే పదార్థాలు మంటను తగ్గిస్తాయి.

## పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపుపై బీఆర్ఎస్ ఆగ్రహం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 19 ప్రజా తీర్పు ప్రతినిధి**





ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకు వస్తున్న నాయకులను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, ప్రజా ప్రతినిధులను గృహ నిర్బంధంలో ఉంచడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. శాంతియుతంగా నర్సంపేట బంద్‌ను నిర్వహించిన ప్రజలకు సంఘీభావం తెలిపేందుకు వస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ని జనగామలో అడ్డుకుని అరెస్ట్ చేయడం, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ని వరంగల్‌లో హౌస్ అరెస్ట్లి చేయడం, ఇతర ముఖ్య నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధించడం లిప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన చర్యలు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బి ఆర్ ఎస్ ప్రశ్నలు 1500 మంది పోలీసులతో విగ్రహం తొలగింపా? రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిభద్రతలపై అనేక సమస్యలు ఉన్న సమయంలో, ఒక దివంగత ప్రజా నాయకుడి విగ్రహాన్ని తొలగించేందుకు భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించడం సమర్థనీయమా? రేవంత్ రెడ్డి .. ఇది పాలనా సామర్థ్యమా? లేక ప్రజా వ్యతిరేకతపై భయమా? ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ఎందుకంత భయం? నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో పెద్ది సుదర్శన్ రెడ్డి పాత్రను ప్రజలు మరచిపోలేదు. మెడికల్ కాలేజ్, రహదారులు, సాగునీటి వంటి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆయన చేసిన కృషి ప్రజల మదిలో ఉంది. అలాంటి ప్రజా నాయకుడి విగ్రహాన్ని తొలగించి, ఆ చర్యను ప్రశ్నిస్తున్న నాయకులను పోలీసుల ద్వారా అడ్డుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ప్రజల మద్దతు ఉందని భావిస్తే, ప్రజల మధ్యకు వచ్చి సమాధానం చెప్పాలి. ప్రజాస్వామ్యంలో నిర్బంధాలకు స్థానం లేదు ప్రజలు ఎన్నుకున్న మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులను వారి ఇళ్లలోనే నిర్బంధించడం, రాజకీయ కార్యక్రమాలకు వెళ్లకుండా అడ్డుకోవడం లిప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం.ప్రజాస్వామ్యంలో విమర్శలను ఎదుర్కోవాలి కానీ, ప్రశ్నించే గొంతులను అణచివేయకూడదు. నర్సంపేట బంద్ విజయవంతం చేసిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు బి.ఆర్.ఎస్ పార్టీ పిలుపునిచ్చిన లినర్సంపేట సంపూర్ణ బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేసిన: వర్తక, వ్యాపార వర్గాలకు –ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు పెట్రోల్ పంపుల నిర్వాహకులకు ఆటో, ఆర్టీసీ డ్రైవర్ల సోదరులకు నర్సంపేట నియోజకవర్గ ప్రజానీకానికి బి ఆర్ ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు. మీరు చూపించిన ఐక్యత, పెద్ది సుదర్శన్ రెడ్డి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానానికి, గౌరవానికి నిదర్శనం. ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు స్పష్టమైన హెచ్చరిక అక్రమ అరెస్టులు, నిర్బంధాలు, కేసులతో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను భయపెట్టలేరు. ఎంతమందిని అరెస్ట్ చేసినా మా ప్రజాస్వామ్య పోరాటం ఆగదు.ఎన్ని కేసులు పెట్టినా ప్రజా సమస్యలపై మా గొంతు వినిపిస్తూనే ఉంటుంది. విగ్రహం తొలగించిన చోటే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించేందుకులి ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తాం. లి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయాలకు అనుగుణంగా లితదుపరి కార్యాచరణను ప్రకటిస్తాం. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజల తీర్పే అంతిమ తీర్పు. జై తెలంగాణ! జై సుదర్శన్ రెడ్డి! జై కె సి ఆర్ జై ఎర్రబెల్లి! తక్కలపల్లి రవీందర్ రావు బి ఆర్ ఎస్ పార్టీ నర్సంపేట డివిజన్ కోఆర్డినేటర్ (ఖానాపురం మాజీ ఎంపీపీ । మాజీ సొసైటీ చైర్మన్)

## విజయ్ సర్కార్ యూటర్న్.. సీజేపీ విద్యార్థి నిరసనలపై నిషేధ ఉత్తర్వు రద్దు



తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తిన దరిమిలా వామపక్షాలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిర్వహించే నిరసనల్లో విద్యార్థులు పాల్గొనకుండా నిరోధిస్తూ జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వును విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం బుధవారం రద్దు చేసింది. ఆగస్టు 14న పాఠశాల, ఉన్నత విద్యా శాఖలకు జారీ చేసిన ఈ ఉత్తర్వును బుధవారం ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. ఈ ఉత్తర్వును సీజేపీ తీవ్రస్థాయిలో విమర్శించింది. ఇది రాజ్యాంగ విరుద్ధమైన, అహేతుక చర్యగా సీజేపీ జాతీయ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ అభివర్ణించారు. అయితే, బీజేపీ ఈ చర్యకు మద్దతు పలికింది. ఆ పార్టీ నేత వినోజ్ పీ సెల్వం సీజేపీ, వామపక్ష పార్టీలను అరాచక శక్తులుగా అభివర్ణించారు.



## బొగ్గు కుంభకోణం కేసుల్లో స్టే ఇవ్వొద్దు

### ఢిల్లీ హైకోర్టుకు సుప్రీం ఆదేశం

బొగ్గు బ్లాక్ కేటాయింపుల కుంభకోణం కేసుల విచారణలపై ఎలాంటి స్టే విధించవద్దని, నిందితులకు హక్కులకు ప్రతికూల నష్టం వాటిల్లకుండా ఉండేందుకు వారి పెండింగ్ అప్పీళ్లను నాలుగు వారాల్లోగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు బుధవారం ఢిల్లీ హైకోర్టును కోరింది. కొన్ని బొగ్గు కుంభకోణం కేసుల్లో నిందితులు ఉపశమనం కోసం హైకోర్టును ఆశ్రయించగా, మరికొన్ని కేసుల్లో సుప్రీంకోర్టును ఆశయించిన విషయాన్ని గుర్తించిన తర్వాత సీజేఐ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, వీ మోహనలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీ హైకోర్టు ఎటువంటి మధ్యంతర స్టే మంజూరు చేయలేదు. అటువంటి పిటిషన్లపై సాధ్యమైనంత వరకు నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని హైకోర్టును ఆదేశిస్తున్నాము అని ధర్మాసనం ఉత్తర్వు జారీ చేసింది. బొగ్గు బ్లాక్ కేటాయింపుల కుంభకోణం కేసులలో ప్రత్యేక కోర్టు ఉత్తర్వుల నుంచి ఉత్పన్నమయ్యే అప్పీళ్లను సుప్రీంకోర్టులోనే దాఖలు చేయాలన్న తన 12 ఏండ్ల క్రితం నాటి ఉత్తర్వును గత నెలలో సడలించిన సుప్రీంకోర్టు ప్రత్యేక న్యాయమూర్తి తీర్పులను సవాలు చేస్తూ ప్రాసిక్యూషన్, నిందితులు ఢిల్లీ హైకోర్టు ఆశ్రయించవచ్చని పేర్కొంది. సుప్రీంకోర్టు 1993, 2010 మధ్య కేంద్రం కేటాయించిన 214 బొగ్గు బ్లాకుల కేటాయింపులను 2014లో రద్దు చేయడంతో పాటు ప్రత్యేక సీబీఐ న్యాయమూర్తి ద్వారా విచారణ జరపాలని ఆదేశించింది. అప్పీళ్లను ఢిల్లీ హైకోర్టులో కాకుండా కేవలం సుప్రీంకోర్టులోనే దాఖలు చేయాలని, హక్కులకు భంగం రావొద్దని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశించింది.

## మాసాయిపేట మండల కేంద్రంలో ఘోరం రెండు నెలల కాల వ్యవధిలోనే తల్లి కొడుకు దుర్మరణం

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 19**



మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఘోర విషాద ఘటన చోటు చేసుకుంది రెండు నెలల కాలంలోనే తల్లి కొడుకులు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదాచార్యులు అలుముకున్నాయి. కూలి పని కోసం వెళ్లిన యువకుడు విగత జీవిగా వచ్చాడు వ్యవసాయ పొలం వద్ద గ్రాస్ కట్టింగ్ చేస్తుండగా బోరు మోటర్ కోసం వేసిన కరెంటు వైర్లు తగిలి గ్రాస్ కట్టర్ కి చుట్టుకొని కరెంట్ షాక్ తో ఎడ్ల ప్రవీణ్ తండ్రి ఎడ్ల కిష్టయ్య వయసు( 32) గల యువకుడు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. ఈ దుర్ఘటన తెలుసుకున్న చేగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ చైతన్య రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని బాడీని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి రెండు నెలలకు క్రింద చనిపోవడం ఈరోజు ఈ దుర్ఘటన జరగడంతో గ్రామంలో తీవ్రంగా విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య లాస్య ఇద్దరు చిన్న చిన్న పిల్లలు ఉండడం తండ్రి వృద్ధుడు కావడంతో వాళ్ల ఉనికి ప్రశ్నార్థంగా మారింది అనే గ్రామస్తులు వాపోతున్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన చిగురు మామిడి ప్రథమ పౌరురాలు సర్పంచ్

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ ఆగస్టు 19 రవీందర్ ప్రజాతీర్పు**

చిగురుమామిడి ప్రథమ పౌరురాలు సర్పంచ్ ఆకవరం భవానీ శివప్రసాద్ బీఆర్ఎస్‌ను వీడి బుధవారం రోజున చిగురుమామిడి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి కాంగ్రెస్‌లో చేరగా, మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భవానీ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి ధ్యేయంగానే తాను అధికార పార్టీలో చేరినట్లు చెప్పారు. చిగురుమామిడిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని, మంత్రి సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ...హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు చిగురుమామిడి మండలాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. మండల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్న నమ్మకంతోనే స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు వస్తున్నారన్నారు. ఇప్పటికే చిగురుమామిడికి మోడల్ స్కూల్ మంజూరు చేశామని, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ ఫోర్‌లేన్ రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మండలంలో ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి చిగురుమామిడి మండల సర్పంచి ఫోరం అధ్యక్షుడు మార్కరాజు చిగురు మామిడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి మల్ల రవీందర్,వివిధ గ్రామాల వార్డు మెంబర్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు పోటు మల్లారెడ్డి, రాజిరెడ్డి, అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష లో గైని ప్రమోద్ ప్రతిభ

**పిట్లం, ఆగస్టు 19(ప్రజా తీర్పు):**



పిట్లం మండలంలోని భుర్నాపూర్ గ్రామానికి చెందిన గైని ప్రమోద్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించి ప్రతిభ చాటారు. సెంట్రల్ యూనివర్సిటీ నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రమోద్ 92 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, ఇంటిగ్రేటెడ్ ఆంత్రోపాలజీ కోర్సులో ప్రవేశం పొందారు. కామారెడ్డి జిల్లా బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలవడం విశేషం. సాధారణ కుటుంబానికి చెందిన ప్రమోద్ కష్టపడి చదివి ఈ ఘనత సాధించారు. తల్లి ఆశా వర్కర్‌గా విధులు నిర్వహిస్తుండగా, తండ్రి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు తన చదువుకు పూర్తి సహకారం అందించారని ప్రమోద్ తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి ×ూూ, ×ూూ అవ్వడమే తన లక్ష్యమని చెప్పారు. ప్రమోద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రమోద్ విజయం స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు అభినందించారు.

## గోల్డ్ మార్కెట్‌లో జోష్! ఈసారి పండుగ సేల్స్ బాగుంటాయన్న అంచనాలు



దేశీయ గోల్డ్ మార్కెట్ ఆశాజనకంగా కనిపిస్తున్నదని.. తక్కువ, మరింత స్థిరమైన ధరలతో వినియోగదారులు కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారని ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) తెలిపింది. ఈ క్రమంలోనే ఈసారి పండుగ సీజన్‌లో నగల అమ్మకాలు బాగుంటాయన్న అంచనాను వెలిబుచ్చింది. తాజాగా డబ్ల్యూజీసీ భారతీయ గోల్డ్ మార్కెట్ అప్‌డేట్ ఇచ్చింది. ఇందులో ఇన్నాళ్లూ మార్కెట్‌లో నెలకొన్న స్తబ్ధత తొలగిపోతున్నట్టు పేర్కొన్నది. మార్కెట్‌లో ధరలు పెరిగితే ఆభరణాల విక్రయాలు ప్రభావితం కాగలవని డబ్ల్యూజీసీ స్పష్టం చేసింది. ఈ ఏడాది జనవరి ఆఖర్లో దేశీయ మార్కెట్‌లో బంగారం ధర ఆల్‌టైమ్ హైని తాకిన విషయం తెలిసిందే. 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి 10 గ్రాములు తొలిసారి రూ.1,83,000 పలికింది. అయితే ఆ తర్వాత నుంచి క్రమేణా తగ్గుముఖం పట్టాయి. అప్పటితో పోల్చితే ఇప్పటికీ తులం రేటు దాదాపు రూ.25,000 తక్కువగానే ఉన్నది. ఫిబ్రవరి చివర్లో అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ఎగదోసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పెరిగిన డాలర్ డిమాండ్, క్రూడాయిల్ కొనుగోళ్లు.. బంగారంపై పెట్టుబడులను తగ్గించేస్తూ వచ్చాయి. అయితే గత నెల రోజులుగా మళ్లీ రేట్లు పరుగులు పెడుతున్నాయి. నిజానికి జూన్‌లో దిద్దుబాటుకు గురైన పసిడి ధరలు.. జూలైలో స్థిరంగా ఉన్నాయి. కానీ ఈ నెలలో తిరిగి విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ముమ్ముందూ ఇదే ట్రెండ్ కొనసాగితే మాత్రం పండుగ విక్రయాలు ప్రభావితం కాగలవన్న అభిప్రాయాన్ని డబ్ల్యూజీసీ వెలిబుచ్చింది.

# కాలం మారినా మధుర జ్ఞాపకాలను భద్రపరిచే కళ ఫోటోగ్రఫీ

- జమ్మికుంటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు.
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట ఆగస్టు 19 ప్రజాతీర్పు**




కాలం ఎంత వేగంగా గడిచిపోయినా తీపి మధుర జ్ఞాపకాలను పదిలంగా భద్రపరిచే అద్భుతమైన కళ ఫోటోగ్రఫీ అని, ప్రపంచాన్ని ఒక కొత్త కోణంలో సమాజానికి చూపించే శక్తి ఒక్క ఫోటోగ్రాఫర్‌కే ఉందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ కొనియాడారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జమ్మికుంట పట్టణ పరిధిలోని డి.ఎం.ఆర్ బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి తో కలిసి మున్సిపల్ చైర్మన్ పాల్గొని ఫోటో గ్రాఫర్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గం, పట్టణ పరిధిలోని ఫోటోగ్రాఫర్లందరికీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక ఫోటో వెయ్యి జ్ఞాపకాలను, ఎన్నో భావోద్వేగాలను మన కళ్లముందు నిలుపుతుందని, మానవ జీవితంలో ప్రతీ ముఖ్య ఘట్టాన్ని పదిలపరిచే ఫోటోగ్రాఫర్ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, స్థానిక ఎస్.ఐ, ఫోటోగ్రాఫర్స్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేందర్, జమ్మికుంట ప్రెసిడెంట్ ముస్తఫా, ప్రతినిధులు శివకుమార్, నాగరాజు, అనిల్ కుమార్, బిట్ల తిరుపతి, కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీర్పుతో నిజం గెలిచింది - తప్పుడు ప్రచారానికి చెంపపెట్టు

**కొత్తగూడెం, ఆగస్టు 19 (ప్రజాతీర్పు)**



బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా బీసీ సెల్ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ విప్, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన కేసును కోర్టు కొట్టివేయడంతో నిజం గెలిచిందని భూపతి శ్రీనివాసరావు అన్నారు. రాజకీయ కక్షతో కొంతమంది కాంగ్రెస్ నాయకులు, కొన్ని మీడియా సంస్థలు రేగా కాంతారావు ప్రతిష్టను దెబ్బతీసేలా అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం అయినా ఆధారంలేని ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలకాలని సూచించారు. రేగా కాంతారావు ప్రజా సమస్యలు, కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడని పేర్కొన్నారు. ఆదివాసీ నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన నాయకుడిపై ఆధారంలేని ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. న్యాయస్థానం తీర్పును గౌరవించకుండా రాజకీయ లబ్ది కోసం వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. రాజకీయ విమర్శలు చేయడంలో తప్పులేదని, అయితే ఆధారాలు లేని ఆరోపణలతో నాయకుల ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని భూపతి శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రజలు వాస్తవాల ఆధారంగానే నిర్ణయం తీసుకుంటారని, తప్పుడు ప్రచారం ఎప్పటికీ నిలవదని అన్నారు. “నిజం ఎప్పటికైనా గెలుస్తుంది.. తప్పుడు ప్రచారం ఎప్పటికీ నిలవదు” అని భూపతి శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## సర్ ప్రక్రియ గురించి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సమావేశం

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 19**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీ నాయకులతో పోస్ట్ డ్రాఫ్ట్ కార్యకలాపాలు మరియు డ్రాఫ్ట్ పబ్లికేషన్ గురించి బుధవారం కలెక్టరేట్ వి సి హాల్ నందు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చర్చించడం జరిగింది. పోస్ట్ డ్రాఫ్ట్ అప్లికేషన్ అయిన తర్వాత చేయవలసిన ప్రక్రియను రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించడం జరిగింది. సర్ లో డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఓటర్ లిస్టులో ఏమైనా సందేహాలు ఫిర్యాదులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులకు డ్రాఫ్ట్ రోల్ అందించడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రక్రియ సజావుగా జరుగుటకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సి సెక్షన్ సూపర్డెంట్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నుండి సిహెచ్ రాజేశ్వరరావు,బి జె పి నుండి చల్లమల్ల నరసింహ, ఎండి హాబిద్, బి ఎస్ పి నుండి ఎం.స్టాలిన్, బిఆర్ఎస్ నుండి సత్యనారాయణ, వైఎస్ఆర్సిపి నుండి డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు



## ఈరోజుప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 19**

స్థానిక మండల కేంద్రంమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 20న గురువారం ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశానికి మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. మండలానికి సంబంధించిన పలు అంశాలపై సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కోరారు.

## భార్య కు అడ్డంగా దొరికిన ఫోక్ సాంగ్ డాన్సర్ ఈశ్వర సాయి

- ఒకే గదిలో ఉన్న ఫోక్ సాంగ్ డాన్సర్లు ఈశ్వరసాయి, మాధురి
- ఇద్దరిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఈశ్వర సాయి భార్య శరణ్య

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) ఆగస్టు 19**



వేములవాడ పట్టణంలో ప్రముఖ ఫోక్ సాంగ్‌లో నటించిన ఇద్దరి వ్యవహారం కలకలం రేపింది. ఈశ్వరసాయి, మాధురి రాథోడ్ ఫోక్ సాంగ్ డాన్సర్లు కాగా మారుపాక రెడ్డి భవన్‌లో ఒకే గదిలో ఉన్న సమయంలో ఈశ్వరసాయి భార్య శరణ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పోలీసులకు అప్పగించింది రాత్రి సమయంలో ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న శరణ్య... అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇటీవల విడుదలై ప్రాచుర్యం పొందిన “ప్రమీల ఓ ప్రమీల” పాటల్లో నటించిన వీరిద్దరిని ఈశ్వర సాయి భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది. అనంతరం శరణ్య మీడియాతో మాట్లాడుతూ తన భర్తకు మాధురి రాథోడ్ గత కొంతకాలంగా మెసేజ్‌లు పంపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని శరణ్య తెలిపింది. ఏడు సంవత్సరాలుగా తన భర్తతో అన్యోన్యంగా కలిసి ఉంటున్నామని, ఈ వ్యవహారంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు పేర్కొంది. ఇద్దరినీ ఒకే గదిలో పట్టుకున్న సమయంలో తన భర్త తనను క్షమించి, మరో అవకాశం ఇవ్వాలని వేడుకున్నట్లు శరణ్య వెల్లడించింది. ఈ ఘటనపై శరణ్య వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.

హిజ్రాలకు మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి కఠిన హెచ్చరిక.

**మేడిపల్లి, ఆగస్టు 19 ( ప్రజాతీర్పు ):**



మేడిపల్లి,ఆగస్టు :సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని మేడిపల్లి సీఐ జలంధర్ రెడ్డి స్పష్టం చేశారు. బెదిరింపులు, దౌర్జన్యాలు, డబ్బుల కోసం ఒత్తిడి వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. పీర్జాదిగూడ ప్రాంతంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై దాడి జరిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సీఐ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో హిజ్రాలకు సామాజిక బాధ్యతలు, చట్టపరమైన అంశాలపై ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---హిజ్రాలు కూడా సమాజంలో సమాన హక్కులు కలిగిన పౌరులేనని, గౌరవప్రదంగా జీవించే హక్కు వారికి ఉందని తెలిపారు. అయితే జీవనోపాధి పేరుతో ఇతరులను ఇబ్బందులకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడడం, గొడవలకు దిగడం వంటి చర్యలు అసలు సహించబోమన్నారు. ప్రత్యేకంగా శుభకార్యాలు, వివాహాలు, కొత్త వ్యాపారాల ప్రారంభోత్సవాల సమయంలో నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేయకుండా సహకరించాలని సూచించారు. బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, ఒత్తిడి చేయడం, ఘర్షణలకు దిగడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు తలెత్తితే నేరుగా గొడవలకు దిగకుండా పోలీసులను ఆశ్రయించాలని, చట్టబద్ధ మార్గాలను అనుసరించాలని సూచించారు. పోలీసుల సూచనలు పాటిస్తూ పరస్పర గౌరవంతో వ్యవహరిస్తే సమాజంలో హిజ్రాలకు మరింత గౌరవప్రదమైన గుర్తింపు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పోలీసు సిబ్బంది, పలువురు హిజ్రాలు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం





- ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్.
- ప్రయాణించే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సంబంధిత పోలీస్ వారు అలర్ట్ ఐ రక్షణ కల్పిస్తారు.
- దీనితో మహిళలకు, విద్యార్థినులకు, వృద్ధులకు మరింత భద్రత.
- ఆటోవాలాలు బాధ్యతగా ఉండాలి.
- ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలి.
- ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం కోసం పోలీసు కృషి చేస్తున్నది.
- రోడ్డు ప్రమాదాల నిర్మూలనకోసం అరైవ్ అలైవ్..
- జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 19**

ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని, దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. ఈరోజు కోదాడ పట్టణంలో సుమారు 800 ఆటో లకు ఈ క్యు అర్ కోడ్ అందించడం జరిగినది అన్నారు. ఈరోజు కోదాడ పట్టణ లో కాశీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఆటో లకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉంటారు అని, దీనిలో భద్రతా పరంగా టీ సేఫ్ అనే యాప్ కూడా ఉన్నది అన్నారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు అలర్ట్ అవుతారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు. దీని ద్వారా మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు, వృద్ధులకు, పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని తెలియజేశారు. ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు. ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్య పరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుస్తుంటారని అన్నారు. ప్రజల రక్షణలో, సురక్షితంగా గమ్యం చేర్చడంలో బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రమాదాల నిర్మూలన కోసం పోలీసు శాఖ అనుక్షణం కృషి చేస్తుంది అని తెలిపారు, రోడ్డు ప్రమాదాలు నిర్మూలించి ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరడం ఏ లక్ష్యంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. హాజరైన విద్యార్థులను, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ప్రయాణించే సమయంలో ఈ క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని భావితరాలని అన్నారు, ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ యువతను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో యువతే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలియజేశారు అని గుర్తు చేశారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి శక్తిని కోల్పోతున్నారని మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన పట్టణ పోలీసులను, సిఐ శివ శంకర్ ను, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి ను అభినందించారు. భద్రత పరమైన సాంకేతికతను అందించిన యాప్ నిర్వాహకులు రమేష్ రెడ్డి నీ ఎస్పి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఎస్సై అంజి రెడ్డి పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## భర్తను చంపిన ఏఎన్ఎం అరెస్ట్

- పదవీ విరమణ ప్రయోజనాల కోసమే గొడవ

**హుస్నాబాద్ ఆగస్టు 19 రవీందర్ ప్రజా తీర్పు**



పదవీ విరమణ ప్రయోజనాలను రెండో భార్యకు అందజేస్తారనే ఆగ్రహంతో భర్తను హత్య చేసిన భార్యను హుస్నాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో ఈ నెల 16న జరిగిన కోటి వెంకటేశ్వర్లు (62) హత్య కేసులో ఆయన భార్య, ఏఎన్ఎం కోటి రాజమణిని అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. ఈ మేరకు హుస్నాబాద్ సీఐ కె.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. పోలీసుల విచారణలో రాజమణి తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్వర్లు, రాజమణికి సుమారు 35 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. సుమారు 15 ఏళ్ల క్రితం వెంకటేశ్వర్లు తనను, పిల్లలను దూరంగా ఉంచి మరో మహిళను రెండో వివాహం చేసుకుని ఆమెతో కలిసి ఉంటున్నట్లు రాజమణి పోలీసులకు తెలిపింది. వెంకటేశ్వర్లు ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయాల్సి ఉంది. పదవీ విరమణ అనంతరం వచ్చే ప్రయోజనాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను రెండో భార్యకు అందజేయాలని ఆయన నిర్ణయించుకున్నట్లు రాజమణి తెలిపింది. తనను, పిల్లలను నిర్లక్ష్యం చేస్తున్నారనే విషయాన్ని మనసులో పెట్టుకుని భర్తపై ఆగ్రహం పెంచుకున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో ఈ నెల 16న వెంకటేశ్వర్లుతో రాజమణికి వివాదం జరిగింది. మాటామాటా పెరగడంతో రోలు, రోకలిబండతో భర్తపై దాడి చేసినట్లు విచారణలో అంగీకరించింది. తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లును కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నిందితురాలు చూపించిన ప్రదేశంలో హత్యకు ఉపయోగించిన రోలు, రోకలిబండను పోలీసులు గుర్తించారు. పంచనామా నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రాజమణిని మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచినట్లు సీఐ కె.శ్రీధర్ తెలిపారు.

## స్వార్థం కోసం పార్టీని వీడితే ప్రజలే గుణపాఠం చెప్తారు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య

**హుస్నాబాద్ ఆగస్టు 19 రవీందర్ ప్రజా తీర్పు**



స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడితే అలాంటి వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని భారత రాష్ట్ర సమితి మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య అన్నారు. బుధవారం చిగురుమామిడి లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు. చిగురుమామిడి గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కతాటిపై నిలబడి సర్పంచ్ గా ఆకవరం భవానిని గెలిపించినప్పటికి, గతంలో బీఆర్ఎస్ ఎంపీటీసీగా అవకాశం ఇచ్చి గెలిపించి వైస్ ఎంపీపీ అవకాశం కల్పించినా,ఒకానొక సమయంలో ఎంపీపీ గా కూడా అవకాశం కల్పించినా కూడా తల్లి లాంటి పార్టీకి ద్రోహం చేశారని అన్నారు. తన భర్త ఆకవరం శివప్రసాద్ కూడా జిల్లా రైతుబంధు సమితి సభ్యులుగా మరియు గ్రామ శాఖ అధ్యక్షులుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కుటుంబానికి చెందిన భార్యాభర్తలిద్దరికీ పార్టీ ఎన్నో అవకాశాలు కల్పించిందన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఏవో చీటింగ్ కేసులకు భయపడి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారే తప్ప గ్రామ అభివృద్ధి కోసం అని మాయ మాటలు చెప్పడాన్ని నమ్మవద్దన్నారు. ఎప్పటికప్పుడు గ్రామ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని,ఏది ఏమైనా భారత రాష్ట్ర సమితి పార్టీని నమ్ముకున్న ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని, అన్నారు.

# బహుజనుల ఐక్యతే అభివృద్ధికి మార్గం

- బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ నాయకులు
- జిల్లా నూతన బాడీ ఎన్నిక

**సిద్దిపేట ఆగస్టు 19 (ప్రజా తీర్పు)**



దళిత సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం గారి నేతృత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు కులాలు వేరైనా ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక సమస్యలు అనేకం ఒకటే. అభివృద్ధి, విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం మరియు సమాన అవకాశాల కోసం అందరూ ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు పరస్పర సహకారం, ఐక్యతతో ముందుకు వెళ్లాలి. స్థానిక సంస్థల్లో ప్రజల సమస్యలను బలంగా వినిపించడానికి సమర్థవంతమైన నాయకత్వం అవసరం.రిజర్వేషన్ ఉన్న స్థానాల్లో అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశం కల్పించడంతో పాటు, జనరల్/అన్‌రిజర్వ్ స్థానాల్లో కూడా అర్హత ఉన్న బీసీ అభ్యర్థులు ధైర్యంగా పోటీ చేయాలి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి అర్హత కలిగిన పౌరుడి ప్రజాస్వామ్య హక్కు.కులాల పేరుతో పరస్పరం విభజించుకోవడం కాకుండా,బహుజనుల సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలి.మన నినాదం"కులాలు వేరైనా సమస్యలపై పోరాటం ఒకటే."ఐక్యతతో అడుగు –అభివృద్ధి వైపు నడుగు."రిజర్వ్‌డ్ స్థానాలతో పాటు జనరల్ స్థానాల్లోనూ అర్హత ఉన్న బీసీ అభ్యర్థులు ముందుకు రావాలి.ప్రజాస్వామ్యంలో ఐక్యత, సమాన అవకాశం, ప్రజా సేవ అనే మూడు అంశాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే స్థానిక పాలన మరింత బలపడుతుంది అన్నారు.గౌరవ అధ్యక్షులు బోయ రాములు, వనం రమేష్,సాకి ఆనంద్,కంకటి నవీన్ గౌడ్, అశోక్,పెరక పరష రాములు, కాముని నాగేష్,మహేందర్ రావు, కొత్వాల్ యాద నరేందర్,వడ్డే కృష్ణ,ప్రభురాజ్ గంగపుత్ర,తలారి ప్రవీణ్,దుర్గాచారి,బీమసేన ,పరిశరములు అన్నగౌని,నెమలి సుభాష్,శంకర్, చిప్పల యాదగిరి,చీర తిరుపతి,అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ వేయడం జరిగింది జిల్లా అధ్యక్షులుగా తెల్లేరు శ్రీనివాస్ యాదవ్ నియామకం అయ్యారు.ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి రాజా గౌడ్ సిద్దిపేట, వేల్పుల శంకర్ మాదిగ హుస్నాబాద్, బోదసు మల్లేశం వడ్డెర సిద్దిపేట, ఏగ్గడి శేకర్ మాల చేగుంట, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచవరం మహేందర్ మున్నూరు కాపు, మామిల్లా నాగులు, గెళ్ళ శేఖర్ యాదవ్,దేవసాని దయానంద్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు నిమ్మ అశోక్, మండొజు దుర్గాచారి, ఆటో కృష్ణ,జిల్లా ప్రచార కార్యదర్శి కాముని నాగేష్, సహాయ ప్రచార కార్యదర్శి ప్రవీణ్ మాదిగ దుంపల పల్లి,రావుల గణేష్, జిల్లా కోశాధికారి సుల్తాన్ రాజు,సహాయ కో శాదికరి జిల్లాల సంతోష్ గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి గాజుల సల్మాన్ రాజ్, జిల్లా మీడియా ఒ ప్రెస్ కార్యదర్శులు వనం అశోక్ ,ప్రభు రాజ్ గంగపుత్ర,పరక రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శివ రాత్రి శ్రీనివాస్ వడ్డెర,గోపి నరేష్ మాల,అన్నబోయిన మల్లేశం గౌడ్ , చిర్ర తిరుపతి, గెల్లి రాశేఖర్ యాదవ్,ఎకలదేవి కనకరాజు, నమూడ్ల శ్రీకాంత్,దొరగోల్ల శ్రీకాంత్ యాదవ్,సయ్యద్ సిద్దిక్,రాచూరి మల్లేశం, సోదరబోయినా శ్రీనివాస్, గొల్ల రాజేష్ లు నూతన కార్యవర్గం నియమితులయ్యారు, ఈ నూతన బాడికి బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.



## ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే ప్రక్రియలో సూర్యాపేట మహిళలు ముందు ఉండాలి

- గ్రామీణ విద్యార్థులే లక్ష్యంగా కొత్త ప్రోగ్రామ్స్
- యువత, మహిళల ఐడియాలకు వుయ్ హబ్ –
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 19**

ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే ప్రక్రియలో సూర్యాపేట మహిళలు ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా శక్తి ఉత్సవంలో భాగంగా వుయ్ హబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూట్ క్యాంప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ మహిళలు తయారుచేసిన వివిధ రకాల వస్తువులు, పచ్చళ్ళు, జ్యూట్ బ్యాగులను పరిశీలించి అద్భుతంగా ఉన్నాయని అభినందించారు తదుపరి మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వస్తువులను తయారు చేసుకొని ఇంటి గడప దాటి ఇక్కడకు వచ్చిన మహిళామణులకు మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలిపారు. మహిళామణులు అన్ని రంగాలలో ముందుండాలని మహిళా సంఘాలకు సూర్యాపేట జిల్లాలో 700 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగినదని, వాటిని ఇంటి ఖర్చులకు, విద్య, వైద్యం మీద ఖర్చు పెట్టకుండా ఏదో ఒక వ్యాపారం లేదా గ్రూపుగా ఏర్పడి యూనిట్ ఏర్పాటు చేసుకొని లాభాలు అర్జించుకొని మీ కాళ్ళ మీద మీరు ఉన్నత స్థానానికి ఎదగాలని, ప్రతి మండలం గ్రామం నుండి ఒక యూనిట్ రావాలని, కష్టపడే తపన మనలో ఉండాలని, మీరు మీ ఇంటి ఆదాయం పెంచుకోవాలని ఆశ, స్ఫూర్తి, తపన ఉంటే దానికి దారి తొలి అడుగు తీసుకోవాలి అంటే వుయ్ హబ్ మీకు అండగా ఉంటుందని, మహిళలు తమ ఉత్పత్తులను తయారు చేసుకోవడానికి, మార్కెటింగ్ చేసుకోవడానికి వుయ్ హబ్ మీకు కావాల్సిన సలహాలు సూచనలు ఇస్తుందని, మహిళలకు సూర్యాపేటలో మహిళా శక్తి భవనం నిర్మాణం చేపడుతున్నామని త్వరలో దాన్ని ప్రారంభం చేసుకోవడం జరుగుతుందని. మీకు ఇంకేమైనా సందేహాలు సూచనలు ఉంటే సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు 9391609994 నెంబర్ కు ఫోన్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని అలాగే ప్రొడక్ట్స్ తయారు చేయు మహిళలకు సంబంధించి వాట్సప్ గ్రూపు, వాట్సప్ ఛానల్ క్రియేట్ చేయవలసినదిగా డిఆర్డిఓ పి డి కి కలెక్టర్ సూచించారు. డి ఆర్ డి ఓ పిడి సన్యాసయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటున్న వారి అందరిని ఒక గ్రూపుగా తీసుకొని వారిని అత్యున్నత స్థాయికి తీసుకుపోవు లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కావున మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.తదుపరి సి ఇ ఓ సీతా పళ్ళచుని మాట్లాడుతూ వుయ్ హబ్ మహిళల కోసం స్థాపించబడిందని చిన్న మార్కెట్ అనుకోకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎలా ప్రొడక్ట్స్ ఎలా మార్కెట్ చేయాలో ఉపయోగించుకోవాలని, అవకాశాలు ఎలా ఉపయోగించుకోవాలో మీ మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నరసింహారావు, అడిషనల్ డి ఆర్ డి ఓ పి డి సురేష్, డిపిఎం అరుణ్ కుమార్, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు స్వయం సహాయక మహిళలు, వుయ్ హబ్ అసోసియేట్ డైరెక్టర్ జహీర్ అక్తర్ షేక్, ఊహ సజ్జ, టీం సభ్యులు పాల్గొన్నారు.

## పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలి

- ఎంపీడీవో రామ్మోహనాచారి

**హుస్నాబాద్, ఆగస్టు 19 రవీందర్ ప్రజా తీర్పు.**



పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని చిగురు మామిడి ఎంపీడీవో రామ్మోహనాచారి కోరారు. వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వితంతు పింఛన్ కు భర్త మరణ ధ్రువీకరణ పత్రంతో పాటు కుటుంబ వార్షిక ఆదాయం లక్ష యాభై వేల లోపు ఉన్న ఆదాయ ధ్రువపత్రం సమర్పించాలన్నారు. ఒంటరి మహిళలకు 18 సంవత్సరాలు నిండినట్లు వయస్సు ధ్రువపత్రం, ఆదాయ ధ్రువపత్రం అవసరమని తెలిపారు. వికలాంగులు సంబంధిత ధ్రువపత్రాలతో పాటు మండల రెవెన్యూ అధికారి ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం సమర్పించాలన్నారు. గీత, నేత కార్మికులు సంబంధిత శాఖల పత్రాలు సమకూర్చుకొని దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.



## నర్సంపేటలో ఘనంగా గోర్ (బంజారా) తీజ్ పండుగ ప్రారంభం

**నర్సంపేట ఆగస్టు 19 (ప్రజా తీర్పు ప్రతినిధి వెంకట్ )**

నర్సంపేట: గోర్ (బంజారా) సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే తీజ్ పండుగ వేడుకలు నర్సంపేటలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తీజ్ పూజ కోసం ప్రత్యేకంగా నానబెట్టిన గోధుమలను రెండో రోజు తీజ్ పూజా వేదిక ద్వారకాపేట రోడ్ నందు రాయ్ ఫిట్ నెస్ స్టూడియో వద్దకు సంప్రదాయబద్ధంగా తీసుకువచ్చి బుట్టల్లో వేయడం వైభవంగా జరిగింది. సేవాలాల్ మహారాజ్, మేరమా యాడి నినాదాలతో పూజా ప్రాంగణం మార్మోగింది. మహిళలు, యువతులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. తీజ్ పండుగలో భాగంగా అమ్మవారిని ప్రతిష్ఠించి, గోధుమలను బుట్టల్లో వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా గోర్ (బంజారా) సమాజ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. తీజ్ పాటలు, నృత్యాలు, సేవాలాల్ మహారాజ్––మేరమా యాడి నినాదాలతో పండుగ వాతావరణం మరింత సందడిగా మారింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020